# నేడు మండలంలో మంత్రి ఉత్తమ్ పర్యటన




2లో...

మఠంపల్లి సెప్టెంబర్ 14 ప్రభాతవార్త మండలంలోని వివిధ గ్రామాల్లో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు చెరువు కట్టలకు కొనసాగుతున్న పనులను పరిశీలించేందుకు భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదివారం మండలంలోని చౌటపల్లి, మఠంపల్లి గ్రామాల్లో పర్యటించనున్నట్లు అధికారికంగా ఒక ప్రకటనలో తెలిపారు.


నల్లగొండ వార్త







నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం 15, సెప్టెంబర్ 2024 | 16 పేజీలు


# చిరకాల స్వప్నం ఇప్పట్లో నెరవేరేనా?



2లో...

**కార్యాచరణ కార్యరూపం దాల్చని రెవెన్యూ డివిజన్ కేంద్రాల ఏర్పాటు**

**ఆందోళనలను ఉధృతం చేయడంలో నిమగ్నమైన అఖిలపక్షం నేతలు**

భువనగిరి, ప్రభాతవార్త : ఈ ప్రాంత ప్రజల చిరకాల స్వప్నమైన రెవెన్యూ డివిజన్ కేంద్రాల ఏర్పాటులో మరింత ఆలస్యం కనిపిస్తున్నాయి. స్థానిక ఎమ్మెల్యేలు అయిన మందుల సామ్యేలు, ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యేలు బీర్ల ఐలయ్యలు తమ రాజకీయ చతురత ప్రదర్శించి జిల్లా మంత్రుల ఆశీస్సులు పొందితే తప్పకుండా రెవెన్యూ డివిజన్ కేంద్రాల ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ లభించే అవకాశాలు పుష్కలంగా కనిపిస్తున్నాయి. సాధారణ ఎన్నికలకు ముందు ఆలేరు, మోత్కూరు, రెవెన్యూ డివిజన్ కేంద్రాల కోసం ప్రజల నుంచి డిమాండ్‌లు ప్రజల నుంచి పోటీ చేసిన అభ్యర్థులకు ఎదురయ్యాయి.

# నిరుపయోగంగా సెగ్రిగేషన్ షెడ్లు



2 లో..

సేంద్రీయ ఎరువులు తయారీ కానీ వైనం

షెడ్లలో సిబ్బంది, సౌకర్యాల కొరత

చోద్యం చూస్తున్న అధికారులు

**ప్రభాతవార్త, సూర్యాపేట:** ఉన్నత లక్ష్యంతో గ్రామాల్లో నిర్మించిన సెగ్రి గేషన్ షెడ్లు ఆశించిన లక్ష్యాన్ని సాధించడం లేదు. గత ప్రభుత్వము గ్రామాల్లో రహదారుల పక్కన వేస్తున్న చెత్తను తొలగించి ఒక చోట డంపు చేయాలనే ఉద్దేశంతో సెగ్రి గేషన్ షెడ్లను నిర్మించింది. గ్రామ వీధుల్లో, ఇళ్లల్లో చెత్తను తీసుకొని సెక్రిగేషన్ షెడ్లకు తరలిస్తున్నారు. తడి, పొడి చెత్తను వేరు చేసి సేంద్రీయ ఎరువులను తయారు చేయాలనే లక్ష్యం నెరవేరడం లేదు. తడి పొడి చెత్తను వేరు చేసి సదరు షెడ్లలో సేంద్రియ ఎరువులు తయారు చేయాలని నిర్ణయించగా పరిస్థితులు అనుకూలించకపోవడంతో అనుకున్న లక్ష్యము నెరవేరడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 1740 గ్రామపంచాయతీలు ఉన్నాయి.



## సాయుధ పోరాట స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్వహించాలి

పెన్‌పహాడ్,14సెప్టెంబర్,ప్రభాతవార్త: భూమి కొరకు భుక్తికొరకు సైజాం దొరల భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా తెలంగాణ గడ్డమీద ఎర్రజెండా నాయకత్వంలో నడిచిన సాయుధ రైతాంగ పోరాటం ఫలితంగా పేదలకు భూములు పంచి గ్రామ స్వరాజ్యాలు నిర్మించిన ఘనత ఎర్ర జెండాకు ఉందని ,ఆ స్ఫూర్తితో ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు. పిలుపునిచ్చారు.

11లో...

# గణేష్ నిమజ్జన శోభయాత్ర ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలి

నిఘా నీడలో శోభయాత్ర నిరంతర పర్యవేక్షణ

950 మంది సిబ్బందితో శోభయాత్రకు పటిష్ట బందోబస్తు

జిల్లా వ్యాప్తంగా 4,831 విగ్రహాల ఏర్పాటు

శోభయాత్ర సందర్భంగా పట్టణ కేంద్రంలో ట్రాఫిక్ మళ్లింపు

నిమజ్జన ప్రాంతాల్లో గజ ఈతగాళ్ల ఏర్పాటు

జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్



నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త: జిల్లాలో సోమవారం నిర్వహించే గణేష్ నిమజ్జన శోభయాత్ర ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని శాఖల సమన్వయంతో నిమజ్జనం ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా పోలీస్ శాఖ అన్ని రకాల ముందస్తు ఏర్పాటు చర్యలు తీసుకుందని జిల్లా ఎస్పీ తెలిపారు.

8లో...

# నిరుపయోగంగా సెగ్రిగేషన్ షెడ్లు

మొదటి పేజీ తరువాయి...

తడి, పొడి చెత్తను వేరు చేసి సేంద్రీయ ఎరువులను తయారు చేయాలనే లక్ష్యం నెరవేరడం లేదు. తడి పొడి చెత్తను వేరు చేసి సదరు షెడ్లలో సేంద్రియ ఎరువులు తయారు చేయాలని నిర్ణయించగా పరిస్థితులు అనుకూలించకపోవడంతో అనుకున్న లక్ష్యము నెరవేరడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 1740 గ్రామపంచాయతీలు ఉన్నాయి. 19 మున్సిపాలిటీలు ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలో 475 గ్రామాల్లో, నల్లగొండ జిల్లాలో 844 గ్రామాల్లో, యాదాద్రి భువనగిరి జిల్లాలో 421 గ్రామాలలో సెగ్రిగేషన్ సెడ్లను నిర్మించారు. ఒక్కొక్క షెడ్డుకు ప్రభుత్వము 12 లక్షలు మంజూరు చేసింది. యుద్ధ ప్రాతిపదికపై అప్పటి సర్పంచులు, అధికారులు నిర్మించారు. గ్రామ వెలుపల ఈ షెడ్లను నిర్మించారు. గ్రామ వెలుపల ఈ షెడ్లను నిర్మించారు. పలుచోట్ల నిరుపయోగంగా దర్శనమిస్తున్నాయి. సేంద్రియ ఎరువులను తయారు చేసేందుకు కావలసిన సిబ్బంది, వర్కర్స్ లేకపోవడంతో అనుకున్న లక్ష్యము దెబ్బతింటుంది. జనాభాకు అనుగుణంగా గ్రామపంచాయతీలలో మల్టీపర్పస్ వర్కర్స్‌ను నియమించారు. ఒక్కొక్కరికి నెలకు 8200 రూపాయలు వేతనము చెల్లిస్తున్నారు. నెలవారీగా రాకపోవడంతో నెలల తరబడి బకాయి పడడంతో వర్కర్స్ ఉత్సాహంగా పనిచేయడం లేదు. ఒక్కొక్క గ్రామ పంచాయతీలో నలుగురు ఐదుగురికి మించి వర్కర్స్ లేరు. ఉన్నవారు గ్రామంలో అన్ని రకాల పనులు నిర్వహించాలంటే భారం అవుతుంది. వర్కర్స్ సంఖ్యను పెంచడంలో ప్రభుత్వము అధికారఉలు నిర్లక్షనయం చేస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. వర్కర్స్‌కు గ్రామపంచాయతీ పాలకవర్గం వేతనాలు చెల్లించాల్సి ఉంటుంది. వర్కర్స్ పెంచుకున్న కొద్ది వేతనాలు ఇవ్వలేమని పాలకవర్గాలు పట్టించుకోలేదు. ప్రస్తుతము ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతుంది. నిధులు లేక వారు గ్రామాల్లో పనులు చేపట్టలేని పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో కొత్తగా మల్లీపర్పస్ వర్కర్స్‌ను నియమించుకుంటే వేతనాలు ఎక్కడి నుంచి తేవాలని వారు వెనకంజ వేస్తున్నారు. జనాభాకు అనుగుణంగా వర్కర్స్ పెరిగితే సెగ్రిగేషన్ షెడ్లలో సేంద్రియ ఎరువులను తయారు చేసే అవకాశం కలుగుతుంది. సిబ్బంది కొరత కారణంగా నిత్యము ట్రాక్టర్ల పై చెత్తను సెగ్రిగేషన్ షెడ్లకు తరలలించలేకపోతున్నారు. కొందరు ఇళ్లలోనే చెత్తను ఉంచుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. నేటికీ రహదారుల పక్కన చెత్తకుప్పలో దర్శనమిస్తున్న సంగతి తెలిసిందే. గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు గుర్తించి ట్రాక్టర్స్ చెత్తను తరలించేలా చర్యలు తీసుకుంటున్నారు. ఇది ఇలా ఉండగా సిగ్రిగేషన్ షెడ్లలో సరైన సౌకర్యాలు కల్పించలేదు. ఎరువుల తయారీకి అనుకూలంగా షెడ్లు లేవని విమర్శిస్తున్నారు. అధికారుల సర్యవేక్షణ కొరబడిందని విమర్శలు వస్తున్నాయి. సెంద్రియ ఎరువులు ఎందుకు తయారు చేయడం లేదని అధికారులు



ప్రశ్నించకపోవడంతో సమస్య పరిష్కారానికి నోచుకోవడం లేదు. గ్రామపంచాయతీ వర్కర్స్ నిత్యము ఇంటింటికి తిరిగి తడి, పొడి చెత్తను వేరువేరుగా తీసుకొని సెక్రిగేషన్ షెడ్లకు తరలించి వేరు చేసి సేంద్రియ ఎరువులను తయారు చేయాల్సి ఉంటుంది. షెడ్లలో ఉన్న బ్లాక్‌లో వేరు చేయాల్సి ఉంది. రోజుల తరబడి చెత్తను అందులో మగ్గించితే ఎరువుగా మారుతుంది. ఎరువులు రైతులకు అమ్మి ఆదాయం పొందవచ్చు. గ్రామపంచాయతీకి కూడా ఆదాయం వస్తుంది. వచ్చిన ఆదాయంతో గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టవచ్చు. తడి పొడి చేత్త వేరుచేసి సేంద్రీయ ఎరువులను తయారు చేయకపోవడంతో గ్రామపంచాయతీలకు వచ్చే ఆదాయ వనరులు తగ్గుతున్నాయి. గ్రామపంచాయతీలకు ఆదాయ వనరులు తక్కువగా ఉండటంతో సెగ్రికేషన్ షెడ్లలో సేంద్రియ ఎరువులను తయారు చేసుకుంటే ప్రయోజనం కలుగుతుంది. ప్రస్తుతం ప్రత్యేక అధికారుల పాలనలో సేంద్రియ ఎరువుల తయారీ ఇబ్బందిగానే మారింది. అధికారులు కూడా ఈ విషయంలో ఏమీ చేయలేని పరిస్థితి ఏర్పడింది. సౌకర్యాలు లేకపోవడంతో సేంద్రియ ఎరువుల తయారీకి సంబంధించి ప్రభుత్వ లక్ష్యం అమలు కావడం లేదు. గ్రామీణ ప్రాంతాల్లో సేంద్రీయ ఎరువులకు మంచి డిమాండ్ ఉంది. తయారు చేసేందుకు ఎవరు ఆసక్తి చూపకపోవడంతో ఎక్కడ వేసిన గొంగళి అన్న చందంగా పరిస్థితి ఏర్పడింది. గ్రామాల్లో చెత్తను ఇంటింటికి వెళ్లి తీసుకెళ్లేందుకు ఒక్కొక్క గ్రామ పంచాయతీకి ట్రాక్టర్లు కూడా ఇచ్చారు. సిబ్బంది ట్రాక్టర్లను గ్రామంలో తిప్పుతూ చెత్తను కలెక్ట్ చేసుకుని సెక్రికేషన్ షెడ్లకు తరలించాలి. పలు గ్రామాల్లో ఈ విధానము అమలు జరగకపోవడంతో ప్రభుత్వ లక్ష్యము దెబ్బతింటుంది. గొప్ప ఆశయంతో ఆయా గ్రామాలకు ఆదాయ వనరులు సమకూర్చేందుకు షెడ్లను నిర్మించగా క్షేత్రస్థాయిలో అమలు జరగకపోవడంతో అధికారులు కూడా ఏమి చేయలేని పరిస్థితి నెలకొంది. నిరుపయోగంగా ఉన్న సెగిరిగేషన్ షెడ్లు వినియోగంలోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## నేడు మండలంలో మంత్రి ఉత్తమ్ పర్యటన

**మఠంపల్లి సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:** మండలంలోని వివిధ గ్రామాల్లో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు చెరువు కట్టలకు కొనసాగుతున్న పనులను పరిశీలించేందుకు భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదివారం మండలంలోని చౌటపల్లి, మఠంపల్లి గ్రామాల్లో పర్యటించనున్నట్లు అధికారికంగా ఒక ప్రకటనలో తెలిపారు.



మండలంలో చెరువు కట్టలు కూలిపోయి చెరువుల్లో నీరు లేక రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని మరమ్మతులను త్వరగా పూర్తి చేసేందుకు అధికారులను ఆదేశించారు. ఈ పనులను ఆదివారం పరిశీలించనున్నారు.

## క్రిమి సంహారక మందు సేవించి చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**వలిగొండ ప్రభాతవార్త:** క్రిమి సంహారక మందు సేవించి చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని పులిగిల్ల గ్రామంలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాలు పులిగిల్ల గ్రామానికి చెందిన రూపని సత్తయ్య(56) వృత్తి రిత్య వవరి కోసే మిషన్ నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. మిషన్‌పై శ్రీరాం ఫైనాన్స్‌లో ఫైనాన్స్‌లో తీసుకొని కీస్తిలు(ఈఎంఐ) సరిగ్గ కట్టకపోవడంతో ఫైనాన్స్ నియమాల ప్రకారం మిషన్‌ను సీజ్ చేసి తీసుకెళ్లగా



మనస్థాపానికి గురియైన సత్తయ్య ఈనెల 12న క్రిమిసంహారక మందు(గడ్డి మందు) సేవించగా చికిత్స నిమిత్తం హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఈనెల 13న రాత్రి 11 గంటలకు మృతి చెందాడు. మృతుని కుమారుడు రూపని సందీప్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ యుగేందర్ గౌడ్ శనివారం తెలిపారు.

# చిరకాల స్వప్నం ఇప్పట్లో నెరవేరేనా ?

మొదటి పేజీ తరువాయి...

భువనగిరి, ప్రభాతవార్త : ఈ ప్రాంత ప్రజల చీర స్వప్నమైన రెవెన్యూ డివిజన్ కేంద్రాల ఏర్పాటు మరింత ఆలస్యం పరిస్థితులే కనిపిస్తున్నాయి. స్థానిక ఎమ్మెల్యేలు అయిన మందుల సామ్యేలు, ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యేలు బీర్ల ఐలయ్యలు తమ రాజకీయ చతురత ప్రదర్శించి జిల్లా మంత్రుల ఆశీస్సులు పొందితే తప్పకుండా రెవెన్యూ డివిజన్ కేంద్రాల ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ లభించే అవకాశాలు పుష్కలంగా కనిపిస్తున్నాయి. సాధారణ ఎన్నికలకు ముందు ఆలేరు, మోత్కూరు, రెవెన్యూ డివిజన్ కేంద్రాల కోసం ప్రజల నుంచి డిమాండ్‌లు ప్రజల నుంచి పోటీ చేసిన అభ్యర్థులకు ఎదురయ్యాయి. ఇప్పటికే గత కొంత కాలంగా రెవెన్యూ డివిజనల్ కేంద్రాలు ఏర్పాటు కోసం ఉద్యమాలు కొనసాగుతున్నాయి. ఉమ్మడి నల్గొండ జిల్లాలోనే ప్రత్యేక గుర్తింపు కలిగిన మోత్కూరును రెవెన్యూ డివిజన్ చేయాలని స్థానికులు కొంతకాలంగా డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికే కాకుండా మరెప్పుడు పరిష్కారం లభించదంటూ ఏకంగా ప్రజా ఉద్యమానికి పార్టీల తారతమ్యం స్థానిక అఖిలపక్షం నేతలు శ్రీకారం చుట్టారు. ఈ ప్రజా ఉద్యమానికి ప్రధానంగా బీసీ రిజర్వేషన్ పోరాట సమితి ప్రతినిధి బుర్ర శ్రీనివాస్ నాయకత్వం వహించారు. ఇదిలా ఉండగా అఖిలపక్షం నేతలు ఆలేరు, మోత్కూరు మండల కేంద్రాల్లో రెవెన్యూ డివిజనల్ కేంద్రాలు ఏర్పాటు చేయాలంటూ వంటా వార్పులు, ధర్నాలు, రాస్తారోకోలు ఇలా వివిధ రూపాల్లో ఆందోళన కార్యక్రమాలు అప్పటి పాలకులను కదిలించేలా చేశాయి. మాజీ ఎమ్మెల్యే సునీత మహేందర్‌రెడ్డి, ఆలేరు నియోజకవర్గ కేంద్రమైన ఆలేరులో రెవెన్యూ డివిజన్ చేయాలని ఈ ప్రాంత ప్రజలు ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తున్నారని అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయారు. మోత్కూరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని కోరుతూ ఈ ప్రాంత నాయకులు ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేయడంతో పాటు సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రికు పోస్టు కార్డుల ద్వారా తమ ఆవేదనను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ లేఖలు పంపించారు. గత ప్రభుత్వ హయాంలోనే మోత్కూరును రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని ఈ ప్రాంత ప్రజలు కొన్నేళ్ళుగా డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటి ఎమ్మెల్యే, ఎంపీలకు వినతిపత్రాలు అందజేశారు. తిరిగి మళ్లీ ఉద్యమానికి సిద్ధమవుతున్నారు. ప్రస్తుతం తుంగతుర్తి ఎమ్మెల్యేగా ఎన్నికైన మందుల సామ్యేలు సైతం సాధారణ ఎన్నికలకు ముందు అఖిలపక్షం నేతలతో కలిసి మోత్కూరులో రెవెన్యూ డివిజన్ కేంద్రం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసిన వారిలో




ముందు వరుసలో ఉన్నారు. కాగా అడ్డగూడూరు మండలంలోని మారుమూల గ్రామం అయిన లక్ష్మీదేవికాల్వ నుంచి జిల్లా కేంద్రానికి వెళ్ళాలంటే సుమారు 80 కిలో మీటర్ల దూరం ఉంటుంది. దూర భారంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. సమీప మండలాలైన గుండాల, మోత్కూరు, అడ్డగూడూరు, ఆత్మకూరు(ఎం), మోటకొండూర్, వలిగొండను కలుపుతూ మోత్కూరును రెవెన్యూ డివిజన్ చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికే మోత్కూరు మండల కేంద్రంలో ఎస్జీవో, సీడీపీవో, ట్రాన్స్‌కో సబ్ డివిజన్, సబ్ రిజిస్ట్రార్, అగ్నిమాపక, ఎక్సైజ్ కార్యాలయాలు పనిచేస్తున్నాయి. అసెంబ్లీ ఎన్నికలకు ముందు తాము ఎన్నికైతే రెవెన్యూ డివిజన్ కేంద్రాలను ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీ నెరవేర్చాలంటూ ఇప్పటికే అఖిలపక్షాల నేతలు డిమాండ్ చేస్తున్నారు. కాగా త్వరలో జరగనున్న స్థానిక సంస్థల్లో ఎన్నికల్లో రెవెన్యూ డివిజన్ కేంద్రాల ఏర్పాటు అంశం మరో మారు తెరపై తీసుకురావడానికి ఆలేరు, మోత్కూరు ప్రాంతాల ప్రజలు అఖిలపక్షాల ఆధ్వర్యంలో జేఏసీలు ఏర్పాటు చేసుకుని ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయడానికి కార్యాచరణ ఇప్పటి నుంచే రూపొందించుకుంటున్నారు. నూతన రెవెన్యూ డివిజన్ మండలాల పునర్విభజన సమయంలోనే ఆలేరు, మోత్కూరు, రెవెన్యూ డివిజన్ కేంద్రాల ఏర్పాటు ప్రతిపాదనలు వెళ్ళిన కార్యరూపం దాల్చలేదు. మోత్కూరు, ఆలేరు పట్టణ కేంద్రాల్లో రెవెన్యూ డివిజన్ సాధాన కోసం దశల వారీగా ఆందోళన ఉధృతం చేసే ప్రణాళికలకు రూపకల్పనలు చేస్తున్నారు. ఎమ్మెల్యే, ఎంపీ, ప్రజాప్రతినిధులకు, ఉన్నతాధికారులకు ఇక్కడికి వచ్చిన పలు




సందర్భాల్లో వినతిపత్రాలు ఇస్తూనే ఉన్నారు. ఇటీవల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి మోత్కూరు ప్రాంత నేతలు ఇదే విషయంపై వినతిపత్రం అందజేశారు. ఇదిలా ఉండగా 2026 సంవత్సరంలో నియోజకవర్గాల పునర్విజన జరిగే అవకాశాలు కనిపిస్తున్నాడో మోత్కూరు రెవెన్యూ డివిజన్ కేంద్రం ఏర్పాటుపై రాజకీయ ప్రాధాన్యత సంతరించుకుంది. వచ్చే సాధారణ ఎన్నికల్లో మోత్కూరు కేంద్రంగా నూతన అసెంబ్లీ స్థానం ఏర్పడే అవకాశాలు ఉన్నట్లు ఊహాగానాలు వెలుబడుతున్నాయి. ఈ నెల 20న జరగనున్న రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో కొత్త గ్రామపంచాయతీలు, మండలాల ఏర్పాటుపై చర్చకు వచ్చే అవకాశాలు ఉన్నందున స్థానిక ప్రజాప్రతినిధులు ప్రత్యేకంగా ఇందుకు సంబంధించిన ఎజెండా నివేదికలను రూపొందించి ఆలేరు, మోత్కూరు మండల కేంద్రాల్లో రెవెన్యూ డివిజనల్ కార్యాలయాల ఏర్పాటుకు కార్యాచరణ రూపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

### -నేతల మద్దుతో ముందుకెళ్తాం

**- బుర్ర శ్రీనివాస్‌గౌడ్, బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు**



అఖిలపక్షం నేతల సహకారంతో ప్రజలను చైతన్యం చేస్తూ మోత్కూరు కేంద్రాన్ని రెవెన్యూ డివిజన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలన్న డిమాండ్‌ను ముందుకు తీసుకుపోతున్నామన్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో తొలి అమరుడు కాసోజు శ్రీకాంత్‌చారి పేరును కొత్తగా ఏర్పాటు అయ్యే రెవెన్యూ డివిజన్ కేంద్రాన్ని నామకరణం చేయాలన్నారు.

# లారీ డ్రైవర్ నిర్లక్ష్యం..
# అంబులెన్స్ డ్రైవర్ మృతి, ముగ్గురికి గాయాలు



*మిర్యాలగూడ, సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త)*



పార్కింగ్ లైట్లు వేయకుండా రాంగ్ పార్కింగ్ చేసిన ఓ లారీ డ్రైవర్ నిర్లక్ష్యం వలన అంబులెన్స్ డ్రైవర్ మధ్యాహ్నం రాకేష్(24) మృతి చెందిన సంఘటన శుక్రవారం అర్ధరాత్రి మిర్యాలగూడ రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. మిర్యాలగూడ రూరల్ సిఐ వీరబాబు తెలిపిన వివరాలప్రకారం..నెల్లూరు నుంచి సునీత అనే కిడ్నీ పేషంట్‌ని చికిత్స కోసం అంబులెన్స్‌లో హైద్రాబాద్‌కు తరలిస్తున్నారు. కాగా మిర్యాలగూడ మండలంలోని క్రిష్ణాపురం వద్ద నార్కట్‌పల్లి-అద్దంకి రహదారిపై ఎలాంటి పార్కింగ్ లైట్లు వేయకుండా లారీని నిలిపి ఉంచారు. ఇది గమనించని అంబులెన్స్‌డ్రైవర్ రాకేష్ వెనుక నుండి లారీని ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో రాకేష్ అక్కడి కక్కడే మృతి చెందాడు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొనిజెసిబి సహాయంతో శ్రమించి డ్రైవర్‌ను బయటకు తీయగా అప్పటికే అతుడు మృత్యువాతపడినటుతెలిపారు. అంబులెన్స్‌లో ఉన్న సునీత బధువుసుబ్బమ్మ కేర్ టేకర్ శివ టెక్నీషియన్ కొండేటి సునీల్‌లకు స్వల్ప గాయాలు అయ్యాయి. మృతుని తల్లి పుష్పలత ఫిర్యాదు మేరకులారీ డ్రైవర్ మనుపాషాపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. మృతునికి భార్య, కుమార్తె ఉన్నారు. హైవే రహదారులపై సూచికలు లేకుండా వాహనాలు నిలిపితే చర్యలు తీసుకు మంటాని సిఐ హెచ్చరించారు.



# ట్రిపుల్ ఆర్‌లో కోల్పోయే భూములకు భూములే ఇవ్వాలి

*చౌటుప్పల్, సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త)*

చౌటుప్పల్ ఆర్డిఓ రెవిన్యూ పరిధిలో ట్రిపుల్ ఆర్ విస్తరణలో భూములు, ప్లాట్లు కోల్పోయే రైతులకు సరిసమాన భూములను ఇవ్వాలని ట్రిపుల్ ఆర్ భూ నిర్వాసితుల అఖిలపక్ష కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. జిఎం పిఎస్ రాష్ట్ర నాయకులు బండారు నర్సింహ అధ్యక్షతన స్థానిక శుభం ఫంక్షన్ హాల్‌లో భూ నిర్వాసితులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, రైతు సంఘం రాష్ట్ర నాయకులు బూర్గు కృష్ణారెడ్డిలు మాట్లాడుతూ ట్రిపుల్ ఆర్‌లో భూములు కోల్పోయే రైతులకు బహిరంగ మార్కెట్‌లో భూముల విలువలను పరిగణలోకి తీసుకుని పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డిలు చొరవ తీసుకుని రవాణా శాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో కలిసి భూ నిర్వాసితులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం వలిగొండ రోడ్డు చౌరస్తాలో భూ నిర్వాసితులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటిసి పెద్దిటి బుచ్చిరెడ్డి, బోరెం నర్సిరెడ్డి, పల్లె శేఖర్‌రెడ్డి, ఆకుల ధర్మయ్య, బోయ యాదయ్య, గుండె బోయిన వెంకటేశం, గోపగోని లక్ష్మణ్‌గౌడ్, ఉష్కాగుల రమేష్‌గౌడ్, సందగల్ల మల్లేశం, జాల వెంకటేశం, జంగయ్య, శ్రీశైలం, యాదయ్య, మైసయ్య, నర్సింహ, బోరెం ప్రకాష్‌రెడ్డి, బోగయ్య, యాదయ్య, చింతల ప్రభాకర్‌రెడ్డి, సంజీవరెడ్డి, ఉపేందర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, అంజయ్య తదితరులున్నారు.



# వినాయక మండపాల వద్ద కొనసాగుతున్న అన్న ప్రసాద వితరణ

*చౌటుప్పల్, సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త)*



చౌటుప్పల్ మున్సిపాలిటీలోని రాణి రుద్రమ వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శనివారం వినాయక మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండపం వద్ద లోక కల్యాణం కాంక్షిస్తూ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వేద మూర్తుల మంత్రోత్స వాల మధ్య యజ్ఞం నిర్వహించారు. అనంతరం సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, గాంధీ గ్లోబల్ మండల అధ్యక్షురాలు వెన్‌రెడ్డి సంధ్య రాజు, కౌన్సిలర్లు పోలోజు శ్రీధర్‌బాబు, తాడూరి శిరీష పరమేష్, కెవిపి. కృష్ణారావు, పోలోజు శ్రీలత, ఉజ్జిని మంజుల, బొబ్బిళ్ల మురళి, పోలోజు శ్రీనివాసచారి, సామిడి రాఘవరెడ్డి, గుజ్జుల సురేందర్‌రెడ్డి, నాగభూషణం, చిరంజీవి, ప్రకాష్‌రెడ్డి, శివారెడ్డి, బాతరాజు సత్యం, శంకర్, అన్నదాన పోషకులు డా॥శ్వేతా ప్రియాంక, సుధీర్, దుర్గ ప్రసాద్, సౌజన్య, పుట్ట సైదులు రమణ, ఉత్సవ కమిటీ ప్రతినిధులు పద్మ, రజిత, అరుణ, ఉష, రాజశ్రీ, నవ్య, ఉమ, నీరజ,సంధ్య, వాణి, సరిత, లావణ్య, పారిజాత, అమరావతి తదితరులున్నారు.

# ఆయుష్మాన్ ఆరోగ్య శిబిరాన్ని సందర్శించిన డిప్యూటీ డిఎంహెచ్‌ఓ

*బీబీనగర్, సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త)*

బీబీనగర్ మండలం కొండమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో జరుగుతున్నటువంటి ఆయుష్మాన్ ఆరోగ్య శిభిర్ శిబిరాన్ని డిప్యూటీ డిఎంహెచ్ఓ డా॥శిల్పిణీ శనివారం సందర్శించి పరిశీలించారు. శిబిరానికి వచ్చేవారికి అందుతున్న సేవల గురించి సమీక్షించారు. అసంక్రమిక వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డా॥రమాదేవి, ఎంఎల్‌హెచ్‌పి శ్రీనివాస్‌రెడ్డి, ప్రవీణ్‌కుమార్, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడి టీచర్లు తదితరులున్నారు.



# అప్పగించిన బాధ్యతలను సద్వినియోగం చేసుకోవాలి

**బీబీనగర్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త** బీబీనగర్‌లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ సైనిక శిక్షణ మహిళా డిగ్రీ కళాశాలలో శనివారం ఇన్వెస్టిచర్ సెరెమీనిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా 38 లేడీ కాడెట్స్‌కి కాలేజ్ డార్మెటరీ, మెస్, క్రీడా విభాగాల్లో లీడర్స్ బాధ్యతలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డా॥జి.నిరూప మాట్లాడుతూ క్యాడెట్స్ ఇచ్చిన హోదాలను, బాధ్యతలను సద్వినియోగం చేసుకుని కాలేజ్ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ పి.రూప, శ్రీలత, అధ్యాపకేతర సిబ్బంది తదితరులున్నారు.



# నేరాలు-దారుణాలు

## వినాయకుని మండపంలో విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

*చింతపల్లి,14సెప్టెంబర్,(ప్రభాతవార్త):*



చింతపల్లి మండలం కృష్ణరాయని పల్లి గ్రామంలో వినాయక చవితి సందర్భంగా అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన వినాయక మండపంలో ఒక యువకుడు విద్యుత్‌షాక్‌తో మృతి చెందగా ఆ గ్రామంలో విషాదం నెలకొన్నది. వివరాల ప్రకారం శనివారం పండుగ ఉత్సాహంలో ఉన్న యువకుడు గణేష్ మండపంలో లైట్ బిగిస్తుండగా,ఒక్కసారి విద్యుత్‌షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు.కృష్ణరాయనపల్లి గ్రామానికి చెందిన కారింగు రామచంద్రం,లక్ష్మమ్మ పెద్ద కుమారుడు కారింగు వర్ధన్‌గౌడ్(21) హైద్రాబాద్‌లో బిటెక్ చదువుతున్న యువకుడు వినాయకచవితి సందర్భంగా గ్రామంలోని వినాయక మండపంలో విద్యుఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. యువకుడి మృతి కుటుంబంలో తీరని విషాదం నింపింది.తమ కండ్ల ముందే యువకుడు విద్యుత్‌షాక్‌తో మృతి చెందడంతో గ్రామ ప్రజలు కన్నీటిపర్యంతం అయ్యారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

*చౌటుప్పల్, సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త)*

చౌటుప్పల్ మున్సిపాలిటీలోని లింగోజిగూడెం స్టేజి వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి తీవ్ర గాయాలకు గురయ్యాడు. ఎస్ఐ యాదగిరి తెలిపిన సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. లింగోజిగూడెంకు చెందిన జంపాల కిషన్(63) తన కుమారుడికి టిఫిన్ బాక్స్ ఇచ్చేందుకు ఆటోలో వచ్చి రోడ్డు దాటి ఇచ్చి తిరిగి వస్తున్న సమయంలో అతి వేగంగా వచ్చిన టిఎస్05ఎఫ్‌హెచ్ 3319 డ్రైవర్ కిషన్‌ను బలంగా ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో అతడి రెండు కాళ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఈ మేరకు జంపాల సాయితేజ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఆయన తెలిపారు.

## నిమజ్జనం కోసం వెళ్లి అనంతలోకాలకు

*చౌటుప్పల్, సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త)*



చౌటుప్పల్‌లో స్నేహితులతో కలిసి వినాయక నిమజ్జనం కోసం వెళ్లిన యువకుడు రోడ్డు ప్రమాదానికి గురై అనంత లోకాలకు వెళ్లిన సంఘటన శనివారం ఉదయం చోటు చేసుకుంది. లింగోజిగూడెంకు చెందిన బైరం వెంకన్న(23) ఎలక్ట్రీషన్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. తన స్నేహితులతో కలిసి వినాయక నిమజ్జనం కోసం శుక్రవారం తన మోటార్ సైకిల్‌పై చౌటుప్పల్‌కు వచ్చాడు. తిరిగి శనివారం తెల్లవారు జామున ఇంటికి వెళ్తున్న సమయంలో చిట్యాల నుంచి లింగారెడ్డిగూడెం వైపు వెళ్తున్న టిజి10టి/ఆర్ 9017 కారు బలంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలకు గురి కాగా చికిత్స నిమిత్తం అంబులెన్స్‌లో హైద్రాబాద్‌కు తరలిస్తున్న సమయంలో మార్గమధ్యలో మృతి చెందినట్లు తెలిపారు. మృతుని తండ్రి సైదులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ యాదగిరి తెలిపారు.

## గణపతి మండపాల వద్ద అన్నదానాలు

*సంస్థాన్‌నారాయణపురం, సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త)*



సంస్థాన్‌నారాయణపురం మండల కేంద్రంలోని చౌరస్తా వద్ద యువజన సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి మండపాల వద్ద శనివారం అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎస్ఐ జగన్ ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ప్రారంభించారు. వేడుకల్లో యువ జన సమాఖ్య ప్రతినిధులు, ప్రజలు, ఉత్సవ కమిటీ ప్రతినిధులు తదితరులున్నారు.

# నర్సింహులగూడెం గ్రామంలో ఫీవర్ సర్వే నిర్వహణ

-డెంగ్యూతో ఆందోళన చెందవద్దు

**మునగాల ప్రభాతవార్త:** మునగాల మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రేపాల పరిధిలోని నర్సింహుల గూడెం గ్రామం నందు పరిసరాల పారిశుధ్యం దోమల నివారణపై ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నోడల్ పర్సన్ లింగ రామకృష్ణ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు పరిశుభ్రంగా ఉంటూ రోగాల బారిన పడకుండా చూసుకోవాలని కోరారు. ప్రస్తుత వర్షాకాలంలో తీవ్రంగా వ్యాపిస్తున్న సీజనల్ వ్యాధులు డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా, బోదకాలు, మెదడువాపు, హైపటైటిస్ బి కామెర్లు, టైఫాయిడ్ పలు రకాల వ్యాధులను అరికట్టడానికి పరిశుభ్రమైన నీరు, ఆహారం, పారిశుధ్యంతోనే సాధ్యమని, ప్రజలకు అవగాహన కల్పిస్తూ చైతన్య పరుస్తున్నారు. గృహాల మధ్యలో పెంటకుప్పలు లేకుండా చేయాలి, మురుగుదొడ్లనే వాడాలి, మల విసర్జన బయట చేయరాదు, ఏడీస్ ఈజిప్టీ దోమ మంచినీళ్లలోనే పెరుగుతుంది. కాబట్టి ఇది డెంగ్యూ జ్వరాన్ని కలగజేస్తుంది. దోమల పుట్టకుండా కుట్టకుండా చూసుకోవాలి, దోమతెరలను వాడాలని, గ్రామములో ఆశ వర్కర్లతో ఫీవర్ సర్వే నిర్వహించి మందులను పంపిణీ చేశారు. దోమల నివారణ కోసం నీటి గుంటలో ఆయిల్ బాల్స్ వేశారు. మురుగు కాలువల్లో టెమిఫాస్ ద్రావణాన్ని గ్రామపంచాయతీ సిబ్బందితో పిచికారి చేపించారు. ఆరోగ్య కేంద్రంలో అన్ని



రకాల చెప్పులకు రక్త పరీక్షలు నిర్వహిస్తున్నారు. ప్రజలు వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వ్యక్తి గత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటిస్తూ గృహాల్లో దోమల నివారణ కోసం ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలి. వీధులలో బ్లీచింగ్ పౌడర్ చల్లించటం జరిగింది, ప్రజలందరూ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి భాస్కర్ రాజు, ఏఎన్ఎం పద్మ, గ్రామ పంచాయతీ కార్యదర్శి ఉదయ్ కుమార్, సిబ్బంది పరశురాములు, సురేష్, ఆశ వర్కర్లు లక్ష్మి, సుధారాణి, విజయలక్ష్మి(మాణిక్యమ్మ) తదితరులు పాల్గొన్నారు.

కోదాడ వార్త



## వినాయక చవితి వేడుకలు

నడిగూడెం,సెప్టెంబర్14,ప్రభాతవార్త :



స్థానిక శ్రీకోదండ రామస్వామి దేవస్థానంలో వినాయక చవితి వేడుకలు శనివారం ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. నవరాత్రుల్లో భాగంగా వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు వరదాచార్యులు ఎంతో నిష్ఠతో పూజా కార్యక్రమాలను చేపట్టారు. మండలం లోని వివిధ గ్రామాలలో వినాయక చవితి వేడుకలు కొనసాగు తున్నాయి. కోదండ రామస్వామి దేవస్థానంలో లడ్డూ పాట పాడారు.

## గండిని వెంటనే పూడ్చాలి

నడిగూడెం,సెప్టెంబర్14,ప్రభాతవార్త :

మండలంలోని కాగితారామచంద్రాపురం వద్ద సాగర్ ఎడమ కాలువకు రెండు చోట్ల పడ్డ గండ్లను వెంటనే పూడ్చి పంటలను కాపాడాలని తెలుగు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానికంగా విలేకర్లతో మాట్లాడుతూ .. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరదలతో సాగర్ కాలువకు పడిన గండిని పూడ్చడంలో తాత్సారం చేస్తూ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవ హరిస్తుందని అన్నారు. వేలాది ఎకరాల్లో సాగు చేసిన వరి పైర్లు ఎండిపోయాయని అన్నారు. ప్రభుత్వం నుంచి రైతు బంధు, రైతు రుణమాఫీ సహాయం అందక మరో పక్క వానలు, వరదలతో తీవ్రంగా నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని అన్నారు. గండ్లను వెంటనే పూడ్చకపోతే తెలుగు రైతు సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని అన్నారు.

## వరద బాధితుల సహాయార్థం విరాళాల సేకరణ

కోదాడ ప్రభాతవార్త:



వరద బాధితులకు చేయూతనందించేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోదాడ డివిజన్ విద్యాధికారి సలీం షరీఫ్ కోరారు. శనివారం పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల నందు ఇటీవల కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో బాధితులను ఆదుకునేందుకు మేము సైతం అంటూ ఉపాధ్యాయులు, విద్యార్థులచే విరాళాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని అన్నారు. విరాళాల కొరకు తమ వద్దకు వచ్చే విద్యార్థులకు సహకరించాలని కోరారు. సేకరించిన విరాళాల మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వ సహాయ నిధికి అందజేయనున్నట్లు తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం ద్వారా విద్యార్థుల్లో చిన్ననాటి నుంచి సామాజిక స్పృహ, సేవాభావం పెంపుదల కోసం ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ మార్కండేయ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధికి కృషి

నడిగూడెం,సెప్టెంబర్14,ప్రభాతవార్త :



స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల తల్లిదండ్రుల కమిటీని శనివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బాణాల నాగరాజు, ఉపాధ్యక్షుడిగా జిల్లేపల్లి వీరస్వామి, కోశాధికారి కాంపాటి సావిత్రిలను ఎన్నుకున్నారు. సభ్యులుగా పప్పుల రవి, శ్రీదేవి, వెంకన్న, రవి, అంబేద్కర్, గౌరవ సలహాదారులుగా ఎం.శ్రీనివాస్, తదితరులను ఎన్నుకోవడం జరిగింది. పాఠశాల అభివృద్ధికి విద్యార్థుల సంక్షేమానికి కృషి చేస్తామని నూతన కమిటీ సభ్యులు హామీ ఇచ్చారు. అభివృద్ధి విషయంలో వెనకడుగు వేసేది లేదన్నారు. కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సీ.హెచ్.వాణి, వైస్ ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు, సుధ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ ప్రిన్సిపల్‌గా సాయి ఈశ్వరి

నడిగూడెం,సెప్టెంబర్14,ప్రభాతవార్త :



మండలంలోని కరివిరాల మోడల్ స్కూల్ ప్రిన్సిపల్‌గా సాయిఈశ్వరి శనివారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. మునగాల మోడల్ స్కూల్‌లో ప్రిన్సిపల్‌గా పనిచేస్తూ బదిలీపై ఆమె ఇక్కడికి వచ్చారు. పాఠశాల అభివృద్ధికి విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సాయిఈశ్వరిని ఉపాధ్యాయులు అభినందించారు.

## ఉచితంగా నోట్‌బుక్స్,బ్యాగులు పంపిణీ

నడిగూడెం,సెప్టెంబర్14,ప్రభాతవార్త :



మండలంలోని రామాపురం గ్రామంలో శనివారం ఉన్నత పాఠశాలలో ఆశా జ్యోతి ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచితంగా నోట్‌బుక్స్ బ్యాగులను పంపిణీ చేశారు. ఎన్ఆర్ఐ వెలుగేటి కరుణాకర్, రూ.20వేలు అందజేయడంతో నోట్‌బుక్స్ బ్యాగులను అందజేశారు. విద్యార్థుల సంక్షేమానికి సహకరిస్తామని అన్నారు. ఫౌండేషన్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉపేందర్, ఉపాధ్యాయులు రామదాస్, సుధాకర్, రాంబాబు, వీరబ్రహ్మం, శ్రీనివాస్, రమేష్, జానిభేగం, ఆశాజ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనగర్ కాలనీలో ఘనంగా గణేష్ నవరాత్రుల ఉత్సవాలు

కోదాడ ప్రభాతవార్త:



గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భక్తులకు అన్నదానం నిర్వహించడం అభినందనీయమని మాజీ డీసీసీబీ చైర్మన్ ముత్తవరపు పాండు రంగారావు అన్నారు. శనివారం పట్టణంలోని 17వ వార్డులో బత్తినేని హనుమంతరావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు బత్తినేని హనుమంతరావు, భూసాని మల్లారెడ్డి, హరి ప్రసాద్, కేతిరెడ్డి,సత్యనారాయణరెడ్డి, శ్రీనివాసరావు, మల్లికార్జున్, వీరారెడ్డి, శ్రీనివాస రెడ్డి, వల్లూరి సుబ్బారావు, అఖిల్, పత్తిపాక కృష్ణ, పవన్ రెడ్డి, అజయ్, సాయి, మాధవరావు, ఉప్పగండ్ల శ్రీను, రాంబాబు పాల్గొన్నారు.

## విజయ గణపతి దేవాలయంలో ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు



కోదాడ ప్రభాతవార్త:

పట్టణంలోని విజయ గణపతి దేవాలయంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు కమిటీ సభ్యులు కనుల పండువగా నిర్వహిస్తున్నారు. శనివారం భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల పాల్గొని ప్రారంభించారు. అనంతరం లక్కీ డిప్ ద్వారా స్వామివారికి 25 కేజీల లడ్డును డ్రాలో గెలుపొందిన క్రితిక్ అనే భక్తుడికి అందజేశారు. అదేవిధంగా అన్నదానం సందర్భంగా స్వామివారి 12 కేజీల లడ్డును పట్టణంలోని ఒరుగంటి నారాయణ, ధనలక్ష్మి అండ్ సన్స్ జువెలరీ షాప్ నిర్వాహకులు ఒరుగంటి వెంకట బ్రహ్మం, రాము, నవీన్ కుమార్, నిఖిల్‌లు రూ.18,116 వేలంలో దక్కించుకున్నారు. ఈ సందర్భంగా బోలిశెట్టి కృష్ణయ్య అతిథులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విజయ గణపతి దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదానం

నడిగూడెం,సెప్టెంబర్14,(ప్రభాతవార్త :



మండలంలోని చెన్నకేశవాపురం గ్రామంలో గణేష్ నవరాత్రుల్లో భాగంగా గణేష్ యూత్ ఆధ్వర్యంలో శనివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేపట్టారు. పలువురు దంపతులు పీటలపై కూర్చున్నారు. పెద్ద ఎత్తున భక్తులు అన్నదానంలో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులయ్యారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు చంద్రశేఖర్, నాగేశ్వరరావు, పిచ్చయ్య, రామయ్య, భద్రయ్య, నిఖిల్, వీరభద్రం, తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

కోదాడ (ప్రభాతవార్త):



ఈనెల 16న జరగనున్న గణేష్ నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని సూర్యాపేట జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ సూచించారు. శనివారం పట్టణంలో మున్సిపాలిటీ వారి ఆధ్వర్యంలో పెద్ద చెరువు దగ్గర ఏర్పాటు చేసిన గణేష్ నిమజ్జనం ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిమజ్జనా కార్యక్రమాలను ప్రశాంతంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వహించుకోవాలన్నారు. గణేష్ మండపాల కమిటీ సభ్యులు బాధ్యత తీసుకొని నిమజ్జన కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు. ఊరేగింపులలో ఎట్టి పరిస్థితులలో డిజె సౌండ్ సిస్టమ్స్‌ను వినియోగించడానికి వీలు లేదన్నారు. పోలీస్ శాఖ, మున్సిపల్ రెవెన్యూ శాఖ వారు సమిష్టిగా పనిచేసి నిమజ్జన కార్యక్రమాలను పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ సూర్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, డిఎస్పీ శ్రీధర్ రెడ్డి, పట్టణ సిఐ రాములు పాల్గొన్నారు.

# వరద బాధితులకు నిత్యావసరాల పంపిణీ

కోదాడ (ప్రభాతవార్త):



వరద బాధితులను ఆదుకునేందుకు దాతలు ముందుకు రావాలని కోదాడ మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్నేని బాబు, వంటిపులి వెంకటేశ్ లు పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని 29వ వార్డులో ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి పిలుపు మేరకు ఇటీవల వచ్చిన వరదలతో ఇండ్లు మునిగి ఆర్థికంగా నష్టపోయిన బాధితులకు స్థానిక కౌన్సిలర్ వంటి పులి రమా శ్రీనివాస్ నెల రోజులకు సరిపడా బియ్యం, నిత్యవసర సరుకులు పంపిణీ కార్యక్రమాన్ని గడప, గడపకు తిరిగి అందజేశారు. ఈ సంధ్బంగా వారు మాట్లాడుతూ.. కౌన్సిలర్ వంటి పులి రమా శ్రీనివాస్‌లను ఆదర్శంగా తీసుకొని ప్రజలు తమ వంతు వరద బాధితులను ఆదుకునేందుకు ముందుకు రావాలన్నారు. ఈ సందర్భంగా వంద కుటుంబాలకు నిత్యవసరాల పంపిణీ చేశారు.

# భక్తులకు అన్నదానకార్యక్రమం

నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త



వినాయకనవరాత్రి ఉత్సవాలను మండలమంతటా ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాలలో వివిధ గ్రామాలలో అందమైన వినాయక మండపా లను నెలకొల్పి ఘనంగా భక్తిశ్రద్ధలతో పూజాదికార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. మండలంలోని చెర్వు గట్టు గ్రామంలో శ్రీ కృష్ణ యువ జన సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రేగట్టె నవీన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తుల కొరకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఎంతో నిష్టతో పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్న ఉత్సవ నిర్వాహకులను అభి నందించారు. కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# విద్యార్థులతో గణపతి పూజ

నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త

మండలం లోని మాండ్ర గ్రామంలో శివాజీ యూత్ ఆధ్వర్యంలో



నిర్వహిస్తున్న శ్రీ గణప్తి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా స్థానిక ఆంజనేయ స్వామి ఆలయ అర్చకులు ఉత్తరపల్లి నరసింహాచార్యుల అర్చకత్వంలో శనివారం వినాయకుని సన్నిధిలో నిత్యపూజా కార్యక్రమం అనంతరం గ్రామం లోని చిన్నారులకు , విద్యార్థులకు భగవద్గీత, రామాయణం, మహా భారతం వంటి పురాణాల గురించి విశదీకరించి హనుమాన్ చాలీసా పారాయణం చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలకు విద్యార్థి దశనుండే భక్తి మార్గంలో నడిపించి సనాతన ధర్మాన్ని కాపాడాలని అన్నారు. కార్యక్రమాలలో విద్యార్థులు , యూత్ సభ్యులు బండ శ్రీకాంత్ రెడ్డి, వడ్డేపల్లి వెంకన్న, కుమ్మరికుంట్ల రమేష్, దొండ నరసింహ, నన్నూరి భిక్షం రెడ్డి, వెంకట్ రెడ్డి, నర్సిరెడ్డి, రాజురెడ్డి, జక్కిలి రాజు, ఎంపల్ల అంజయ్య, గురిజ అంజయ్య, భక్తులు గ్రామస్థులు పాల్గొన్నారు.

# విఘ్నాలు తొలగి ప్రజలు సుభిక్షంగా ఉండాలి

..వర్తక సంఘం ఆధ్వర్యంలో మహాన్నదాన కార్యక్రమం

**చింతపల్లి,14సెప్టెంబర్,ప్రభాతవార్త:** విఘ్నాలు తొలగి ప్రజలు సుభిక్షంగా ఉండాలని చింతపల్లి సాయి గణేష్ యూత్ అసోసియేషన్ వర్తక సంఘం



కమిటి సభ్యులు అన్నారు. చింతపల్లి మండల వ్యాప్తంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. చింతపల్లి ఎక్స్ రోడ్డు వద్ద వర్తక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథునివద్ద కోమిరిశెట్టి వెంకటయ్య -చంద్రకళ , ఆకారపు శ్రీకాంత్- సరిత ,చెట్లపల్లి హరిప్రసాద్ -స్వాతి దంపతులు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసి అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని ,నవరాత్రి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో ఎటువంటి ఆటంకాలు జరుగకుండా ఘనంగా జరుపుకోవాలని సూచించారు. ప్రజలందరూ భక్తి భావంతో పూజలు జరుపు కోవాలని కోరారుర. అదేవిధంగా వినాయక చవితి ఉత్సవంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా శాంతియుత వాతావరణంలో ప్రజలం తా పూజలు చేసుకోవాలని అన్నారు. విఘ్నాలు తొలగించే వినాయ కుడి కృప మండల ప్రజలందరిపై ఉండాలని , పాడి పంటలు సమృద్ధిగా పండాలని, పశు సంపద వృద్ధి చెందాలని, ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాయిగణేష్ యూత్ అసోసియేషన్ వర్తక సంఘం కమిటి సభ్యులు ,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి ప్రయోజకులు కావాలి

హాలియా, (ప్రభాతవార్త, సెప్టెంబర్ 14:



విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి ప్రయోజకులు కావాలని పల్‌రెడ్డి ఫౌండేషన్ డైరెక్టర్ పల్‌రెడ్డి నర్సింహారెడ్డి అన్నారు. హాలియాలోని జెడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాల నుండి ఎన్‌ఎమ్‌ఎమ్‌ఎస్ పరీక్షలకు హాజరవుతున్న ఎనిమిదవ తరగతికి చెందిన పది మంది విద్యార్థులకు ఐదువేల రూపాయల వాలువ చేసే మెటీరియల్‌ను శనివారం అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఇక ముందు కూడా ఆర్థిక, వస్తు రూపేణా సహాయం చేస్తామని తెలిపారు. ప్రతి సంవత్సరం మా ఫౌండేషన్ ద్వారా 10 లక్షల రూపాయల విలువ కలిగిన సేవలను ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు అందజేస్తున్నట్లు తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుండా కృష్ణమూర్తి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యాయులు శైలజ, సైదులు, నర్సింహారెడ్డి, రామకృష్ణారెడ్డి, సైదిరెడ్డి, అరవిందకుమార్, నోవా నాగేశ్వర్‌రావు, అక్కయ్యబాబు, శకుంతల, పార్వతమ్మ, రవీందర్, షాబుద్దీన్, కల్పలత, వెంకట్‌రాంరెడ్డి, కృష్ణవేణి, అంజయ్య, రవి, శ్రీదేవి, చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అన్న ప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించిన మాజీ సర్పంచు మల్లగారి

బీబీనగర్, సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త



బీబీనగర్ మండల కేంద్రంలో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి మండపం వద్ద శనివారం మాజీ సర్పంచు మల్లగారి భాగ్యలక్ష్మి శ్రీనివాస్‌గుప్తా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు పంజాల సురేష్‌గౌడ్, బెండ ప్రవీణ్, సామల వేణు, టంటం రాఘవేందర్, గోరుకంటి నరేష్, ఎలుగల నరేందర్, బింగి చంద్రశేఖర్ యాదవ్, గోరుకంటి మహేష్, పెరబోయిన నరేష్ యాదవ్, టంటం గణేష్, యూత్ ప్రతినిధులు తదితరులున్నారు.

# సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన

నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త



మారుమూల గ్రామాల నుండి పట్టణాలను అనుసంధానించేందుకు అవసరమైన రోడ్లను వేయించి పల్లెల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో నిరంతరం కృషి చేస్తుందని నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం అన్నారు. శనివారం మండలంలోని గోపలాయిపల్లి గ్రామంలో వేణుగోపాలస్వామి గుట్ట వెళ్ళే దారిలో సాగర్ సంప్ వద్ద సిసి రోడ్డు నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉశయ్య, మాజీ జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య, సట్టు సత్తయ్య, జెరిపోతుల భరత్, గడ్డం పశుపతి, జాల సైదులు, కల్లూరి నాగరాజు, పుల్లెంల అచ్చాలు, ఐదుకుళ్ళ సంపత్, తొలుసూరి నర్సింహ్మ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు వార్త

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు షూ పంపిణీ

**చండూరు రూరల్,14సెప్టెంబర్,(ప్రభాతవార్త):**
చండూరు మండలంలోగల పుల్లెంల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రుద్రగౌని సరస్వతి అధ్యక్షతన శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు మర్రి వినీషారెడ్డి -రాణా సంగ్రామ్‌రెడ్డి సహకారంతో సుమారు 75వేల రూపాయలతో వినీషా రెడ్డి తండ్రి బొబ్బల భాస్కర్‌రెడ్డి చేతులమీదుగా 180మంది విద్యార్థులకు షూ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ సొంత ఊరికి ఏదో ఒకటి చేయాలని ఎప్పటినుండో అనుకుంటున్నానని,ఆ కోరిక తన కూతురిద్వారా నెరవేరిందన్నారు.ఆర్థిక స్థోమతలేక చదువుకోలేనివారిని తాము చేరదీసి చదివిస్తామని వారు తెలిపారు.రాబోయే రోజుల్లో పుల్లెంల పాఠశాల విద్యార్థులకు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తా మన్నారు.ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది,గ్రామస్తుల ఆధ్వర్యం లో బొబ్బల భాస్కర్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు.ఈ కార్య క్రమంలో లయన్ క్లబ్ రీజినల్ చైర్మన్ క్లబ్ ప్రెసిడెంట్ మైల అశోక్‌రెడ్డి,క్లబ్



డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ సంజీవరెడ్డి,క్లబ్ చండూరు ప్రెసిడెంట్ జానయ్య, ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ హైమావతి, మాజీ సర్పంచ్ బొబ్బల మురళి మనోహర్‌రెడ్డి,గ్రామ యువకులు పిన్నింటి నరేందర్‌రెడ్డి,పిన్నింటి వెంకట్‌రెడ్డి, బొబ్బల మహేందర్‌రెడ్డి,బొబ్బల శివకుమార్‌రెడ్డి, పేసర్ల హరీష్,ముక్కాముల రాజు , గుండెబోయిన దిలీప్,తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం

...ఉదారతను చాటిన స్నేహబంధం

రూ.53వేలు అందజేసిన మిత్రులు

పిల్లల చదువు బాధ్యత వహించిన చెన్నపాక నరేష్ సిఎన్ఆర్ ఫౌండేషన్



**చింతపల్లి,14సెప్టెంబర్,ప్రభాతవార్త:**వారంతా చిన్ననాటి స్నేహితులు .కలిసిమెలిసి ఆటలాడుకుంటూ చదువుకున్నారు. పెరిగి పెద్దయి ఎవరికివారు జీవితాలలో స్థిరపడ్డారు. ఇంతలో తమతో చదువుకున్న చిన్ననాటి మిత్రుడు అనారోగ్యంతో అకాల మృతి చెందాడన్న విషయం తెలిసి చలించి పోయారు. ఎలాగైనా స్నేహితుని కుటుంబానికి అండగా నిలవాలని సంకల్పించుకుని బృందంగా ఏర్పడి చేయిచేయి కలిపి చేతనైనంత సహాయాన్ని అందించాలని నిర్ణయించారు.ఈ మేరకు నగదును సేకరించి మొత్తాన్ని మిత్రుడి భార్యకు అందజేశారు.

వివరాల్లోకి వెళితే..మండల పరిధిలోని వర్కాల గ్రామానికి చెందిన పేర్ల ప్రభాకర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు.2007-08 పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన బాల్య మిత్రులంతా కలిసి మృతి చెందిన తమ స్నేహితుని ఆర్థిక పరిస్థితి తెలుసుకున్నారు.ఆ కుటుంబానికి సాయం చేయాలనే సంకల్పంతో రూ.53వేలను సేకరించి మృతిచెందిన తమ స్నేహితుని భార్యకు అందజేశారు.ఆ నగదుతోపాటు ఒక స్నేహితుడు చెన్నపాక నరేష్ సిఎన్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ మృతుని కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలిపారు.స్నేహితుని ఇద్దరు పిల్లల పదవ తరగతి వరకు పూర్తి చదువు బాధ్యతవహిస్తానని హామీ ఇచ్చారు.మానవతా దృక్పథంతో మిత్రునికి అండగా అండగా నిలిచి సాయాన్ని అందజేసిన స్నేహితులను గ్రామస్తులు అభినందించారు. మందుతరంవారికి వీరి స్నేహబంధం ఆర్థికంగా సహాయం స్ఫూర్తిగా నిలుస్తుందని గ్రామస్తులు అన్నారు. అదేవిధంగా పేర్ల భాస్కర్ కుటుంబ సభ్యులు ఆర్థిక సహాయం అందజేసిన స్నేహితులందరికీ పేరుపేరున కృతజ్ఞతలు తెలిపారు.

## గాంధీజీలో ఘనంగా హిందీ దివస్ వేడుకలు


**చండూరు,14సెప్టెంబర్,(ప్రభాతవార్త):**



చండూరులోని స్థానిక గాంధీజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో జాతీయ హిందీ దినోత్సవాన్ని శనివారం ఘనంగా జరుపుకున్నారు.కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు పాల్గొని మాట్లాడుతూ భారత స్వతంత్ర సంగ్రామంలో హిందీభాష పోషించిన పాత్ర, జాతీయ భాషగా గుర్తించబడటానికి గల ఆవశ్యకతను, కారణాలను విద్యార్థులకు వివరించారు.మనమంతా హిందీ భాష నేర్చుకోవాల్సిన అవసరం ఉందని,భాష ఆవశ్యకతను తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థులు,అధ్యాపకులు తయారు చేసిన హిందీ భాష విశిష్టతను తెలియజేసే వివిధ అంశాలను ప్రదర్శనగా ఏర్పాటు చేశారు.ఉత్తమ ప్రదర్శనకు బహుమతులను అందజేశారు.హిందిభాష ఉపాధ్యా యులను అందరినీ ఆయన సత్కరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ సత్యనారాయణమూర్తి, ఎండి నజీరొద్దిన్, కృష్ణయ్య,రాధిక,విజయకుమారి,పుల్లీన్‌బేగం, సంధ్యా రాణి, యాదయ్య, యాదగిరి,గణేష్,విజయ్,తదితరులు పాల్గొన్నారు.

## గణేషునికి ఘనంగా పూజలు

**చండూరు రూరల్,14సెప్టెంబర్,(ప్రభాతవార్త):**



చండూరు మండలం గుండ్రపల్లి గ్రామంలో పూలే అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ నల్లగొండ జిల్లా వైస్ చైర్మన్ కురుపాటి గణేష్ దంపతులు శనివారం పూజా కార్యక్రమం నిర్వహించారు.గ్రామ ప్రజలు,రైతులు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలనంటూ గణేషుడిని వేడుకున్నారు.

# బదిలీపై ఉపాధ్యాయులు...కన్నీరు పెట్టిన విద్యార్థులు

..ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులకు ఆత్మీయ సన్మానం

...ఘనంగా వీడ్కోలు పలికిన విద్యార్థులు

**చింతపల్లి,14సెప్టెంబర్,ప్రభాతవార్త:**సార్ మీరు ఎక్కడికీ పోవద్దు..మాతోనే ఉండాలి ,మీరు మాకు పాఠాలు చెప్పాలి , మీరు లేని ఈ బడికి మేము రాము అంటూ బదిలీపై వెళుతున్న టీచర్లను పట్టుకుని విద్యార్థులు కన్నీటిపర్యంతం అయ్యారు.ఈ సంఘటన చింతపల్లి మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో చోటు చేసుకుంది.11ఏండ్లుగా విధులు నిర్వహించి శనివారం బదిలీపై వెళుతున్న ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ రైసున్నిసాబేగంతో పాటు పని చేస్తున్నటువంటి ఉపాధ్యాయులు 15 మంది బదిలీపై వెళుతున్న సందర్భంగా ఆదర్శ పాఠశాలలో వీడ్కోలు సమావేశం మండల విద్యాధికారి గురువారావు సమక్షంలో శనివారం నిర్వహించారు. విద్యార్థులు ,పాఠశాల వసతి గృహ సిబ్బంది ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.బదిలీపై వెళుతున్న వారిని చూసి విద్యార్థులు కన్నీటి పర్యంతం అయ్యారు. పిల్లలు తమపై పెంచుకున్న ప్రేమకు ఉపాధ్యాయులు సైతం కన్నీళ్లు పెట్టుకున్నారు.ఉపాధ్యాయులు పాఠశాలకు,విద్యార్థులకు చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎంఈవో గురువారావు మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులకు బదిలీలు సహజమని బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు పాఠశాలకు ఎనలేని



సేవలు చేశారని మంచి ఫలితాలు తీసుకొచ్చారని వారి సేవలను కొని యాడారు. గత కొన్ని సంవత్సరాలుగా పాఠశాలలో పని చేసి పాఠశాల అభివృద్ధి,విద్యార్థుల నమోదు విషయంలో బాధ్యతగా విధులు నిర్వర్తించారని కొనియాడారు.బదిలీపై వెళ్లిన పాఠశాలలో కూడా రెట్టింపు ఉత్సాహంతో పని చేయాలని అన్నారు. అనంతరం బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయిని, ఉపాధ్యా యులకు శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను అందించారు. అదేవిధంగా పాఠశాలకు వచ్చిన నూతన ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు పుష్పగుచ్ఛాలు అందించి శాలువాలతో సన్మానించంఇ ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, గ్రామస్తులు , తదిరులు పాల్గొన్నారు.

## ఆలేటి లక్ష్మమ్మ పదవి విరమణ మహోత్సవం

**నాంపల్లి,14సెప్టెంబర్,ప్రభాతవార్త:** నాంపల్లి మండలంలోని పసునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఆఫీస్ సబార్డినేట్‌గా విధులు నిర్వ హిస్తున్న ఆలేటి లక్ష్మమ్మ పదవి విరమణ సన్మానం శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి మండల విద్యాధికారి గురువారావు పాల్గొని మాట్లాడుతూ పాఠశాల ప్రధానో పాధ్యాయులు కె.మల్లికార్జునరావు, లక్ష్మమ్మ సేవలను కొనియాడారు. పదవి విరమణ తరువాత వారు పరిపూర్ణంగా ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యా యులు ఎస్‌కె రంజాన్,నక్క యుగందర్, జింకల సత్యనారాయణ, కె.అరుణ్ కుమార్, నల్లపు యాదగిరి,ఎస్‌కె ఫాతిమా,ఫిజికల్ డైరెక్టర్ నిర్మల,రమేష్, యాదయ్య, పదవి విరమణ పొందిన లక్ష్మమ్మ కుటుంబ సభ్యులు ,బంధువులు పాల్గొన్నారు.



## హరిజనాపురం గ్రామంలో పిచ్చి మొక్కల తొలగింపు

**చింతపల్లి,14సెప్టెంబర్,ప్రభాతవార్త:** చింతపల్లి మండలం హరిజనాపురం గ్రామంలో ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా పిచ్చిమొక్కలు విపరీతంగా పెరిగాయి. పిచ్చిమొక్కలు ఏపుగా పెరగడంతో విష సర్పాలు సంచరించడంతోపాటు క్రిమి కీటకాలు, దోమల బెడద కూడా ఎక్కువైందని గ్రామస్తులు భయాందోళనకు గురవు తున్నారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామ ప్రజలకు చికెన్ గున్యా , డెంగీ , మలేరియా,వైరల్ ఫీవర్ రాకుండా శనివారం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు జిల్లా నగేష్ తన సొంత ఖర్చుతో పిచ్చి మొక్కలను ,ముళ్లపొదలను జెసిబి సహాయంతో తొలగించారు. అదేవిధంగా గ్రామంలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే తన సొంత ఖర్చుతో పరిష్కరిస్తానని తెలిపారు. గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.ఈ కార్యక్రమంలో సిఎన్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చెన్నపాక నరేష్, గ్రామయువకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# మండల స్థాయిలో క్రీడా ఎంపిక పోటీలు

కేతేపల్లి, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:

కేతేపల్లి మండల స్థాయిలో క్రీడా ఎంపిక పోటీలు (స్కూల్ గేమ్స్ ఫెడరేషన్) కేతేపల్లి మండల డిపాల్‌లో నిర్వహించడం జరిగింది. క్రీడల ప్రారంభోత్సవం సందర్భంగా సమావేశ అద్యక్షులు కె. లాజరస్ జిహెచ్ఎం జెడ్పిహెచ్ఎస్ కేతేపల్లి ఆధ్వర్యంలో ముఖ్య అతిధిగా మండల విద్యాధికారి మేక నాగయ్య పాల్గొన్నారు. గౌరవ అతిధులుగా మండల నోడల్ ఆఫీసర్ ఏ.రాజేంద్ర ప్రసాద్, ఫాదర్ శాజ్, హెఛ్ఎం డిపాల్ స్కూల్ కేతేపల్లి, ఓలేటిరాధాకృష్ణమాచార్యులు, హెచ్ఎం కొత్తపేట, పిడిలు పి. హరిత, లక్ష్మి, నాగయ్య, దుర్గామల్లేశ్వరి, బంటు రవి, నరేష్, మాధవి, సైదులు, సిఆర్‌పి ఆవుదొడ్డి మల్లయ్య, కంచర్ల మహేందర్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈసందర్భగా ముఖ్య అతిధి మేక నాగయ్య, పోటీల్లో పాల్గొనడం ద్వార అత్యుత్తమ స్థాయిలో ప్రతిభ చూపితే ముందు ముందు ఎన్నో అవకాశాలు పొంది క్రీడల్లో రాణించడం ద్వారా పేరు ప్రఖ్యాతలు



సంపాదించవచ్చు అని తెలిపారు. ఇక్కడ సెలెక్ట్ అయిన విద్యార్థులు జిల్లా స్థాయిలో బాగా ఆడి మండలానికి మంచి పేరు తేవాలని కోరారు. ఈ సందర్భంగా మండల నోడల్ ఆఫీసర్ ఏ.రాజేంద్ర ప్రసాద్, కె. లాజరస్ జిహెచ్ఎం జెడ్పిహెచ్ఎస్ కేతేపల్లి, విద్యార్థులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలి

చిట్యాల రూరల్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:



పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకుంటే ఎలాంటి రోగాలు దరిచేరవని, చిన్నారులు ఆరోగ్యంగా ఉంటారని హెచ్ఎం శాంతకుమారి, ఏఎన్ఎం పార్వతీ సూచించారు. చిట్యాల మండలం సుంకెనపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ మాసోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలు, బాలింతలకు పోషకాహారం వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత గురించి అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం వారు మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషణ కలిగినటువంటి ఆకుకూరలు పాలు, గుడ్లు మొలకలు, మునగాకు, రాగులు, సజ్జలు, జొన్నలు, శనగలు, బెల్లం, ఆకుకూరలు ఎక్కువగా తీసుకోవాలన్నారు. సమతుల్యమైన ఆహారం తీసుకోవడం వల్ల రక్తహీనత లేకుండా ఉంటారని, దీంతో ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనిస్తారని పేర్కొన్నారు. తల్లి బిడ్డ ఆరోగ్యమే ముఖ్యమని తెలిపారు. అంతకుముందు అంగన్వాడీ ద్వారా అందించే పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను ప్రదర్శించారు. ఈకార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ఎన్.బాగ్యమ్మ, మారం రజిత,ఆశకార్యకర్తలు సుజాత, సంధ్య, బాలింతలు, గర్బిణులు, కిషోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హిందీ భాషా దినోత్సవం

చిట్యాల రూరల్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:



చిట్యాల మండలం ఆరెగూడెం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం హిందీ భాషా దినోత్సవాన్ని ఆపాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయురాలు రేవతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు హిందీ భాష ప్రాముఖ్యతను తెలియజేసేలా కళాకృతులను తయారు చేసి ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హిందీ జాతీయ భాషగా ఉందని, ఈ భాష నేర్చుకుంటే దేశంలో ఏ ప్రాంతానికి వెళ్ళినా అందరితో హిందీలో మాట్లాడడానికి అనుకూలంగా ఉంటుందని తెలిపారు.హిందీ భాషా గొప్పతనం గురించి వివరించి, సులభంగా హిందీ నేర్చుకోవడంలో మెలుకువలు చెప్పారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సత్యపాల్, అరుణ, అంగన్వాడీ టీచర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

## వినాయకుని సన్నిధిలో ఘనమైన పూజలు

నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని 12వ వార్డులో యూవ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. శనివారం స్వామి వారి సన్నిధిలో నిర్వహించిన పూజా కార్యక్రమాలలో మండల ఎలక్ట్రికల్ షాపు అసోసియేషన్ ఆధ్యక్షుడు బోడ వెంకన్న పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ను ఉత్సవ నిర్వాహక కమిటి సభ్యులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బోయపల్లి శ్రవణ్, పబ్బు నాగ రాజు, సత్తమ్మ,సాయికుమార్,రమణమ్మశివ,ప్రసాద్, వెంకన్న పాల్గొన్నారు.



## వినాయకుడి పూజలు... భక్తులకు అన్నదానం

చిట్యాల రూరల్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:



వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకొని చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలోని శాంతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపంలో కొలువైన వినాయకుడికి కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు నీలకంఠం లింగస్వామి, విజయ దంపతులు శుక్రవారం రాత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తుల కోసం వారు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి వడ్డించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అన్న పరబ్రహ్మ స్వరూపం అని, అన్ని దానాల్లో కెల్లా అన్న దానం గొప్పదని, గ్రామస్తులకు అన్నదానం చేయడం నా అదృష్ట మన్నారు. వినాయకుడి ఆశీస్సులతో అందరూ బాగుండాలని పాడి పంటలు బాగా పండాలని కోరుకున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో అర్చకుడు గణేష్ శర్మ, శాంతి యూత్ అసోసియేషన్ సభ్యులు బైరవోని యాదగిరి చంద్రం, నీలకంఠం మహేష్,రాజు, సాయి, గుండెబోయిన రాజు, అశోక్, వెంకటేష్, దేశబోయిన మల్లయ్య, మారయ్య, యాదయ్య, విజయ్, హరీష్, గోపాల్, తిరుమలయ్య, వెంకన్న, మహేష్, రమేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వినాయకుని సన్నిధిలో ప్రత్యేక పూజలు

నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

మండలంలోని 13వ వార్డులో స్నేహమిత్ర యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మాజి జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్ మరియు మాజి సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకన్నలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.కార్యక్రమంలో మట్టిపల్లి శ్రీనివాస్, జక్కలి వెంకన్న, జెనిగె ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.





## గణపతి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్ 14 ప్రభాతవార్త



గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డులలో ప్రతిష్టాపన చేసిన గణపతి విగ్రహాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలు వినాయక మండపాల వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తొమ్మిది రోజులు భక్తిశ్రద్ధలతో దేశంలోనే అతి పెద్ద పండగ అంగరంగ వైభవంగా జరుపుకునే ఈ గణపతి దైవ పూజ కార్యక్రమంలో పాల్గొని నకిరేకల్ నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో, పశు సంపదతో కుటుంబాలు ఎప్పుడు చల్లగా ఉండాలని గణనాధున్ని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దేశం గొప్ప నాయకుడిని కోల్పోయింది

నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త



విద్యార్థి దశనుండే ఎన్నో ఉద్యమాలకు శ్రీకారం చేట్టిన గొప్ప కమ్యూనిస్టు వారి , విద్యార్థుల అభివృద్ధి కోసం అనాటి ప్రధాని ఇందిరాగాంధి తో యునివర్సిటీ వైస్ చాన్సలర్ పదవికి రాజీనామా చేయించిన గొప్ప వ్యక్తి కామ్రేడ్ ఏచూరి ఆశయ సాధనకు మహాత్మాగాంధి విశ్వవిద్యాలయ విద్యార్థులు నిరంతరం కృషి చేయాలని యునివర్సిటీ విద్యార్థి నాయకులు పిలుపునిచ్చారు.శనివారం మహాత్మాగాంధి యునివర్సిటీ అఖిలపక్ష విద్యార్థి నాయకుల ఆధ్వర్యంలో కామ్రేడ్ ఎస్ఎఫ్ఐ మాజి జాతీయ అధ్యఓఉడు మాజి రాజ్యసభ సభ్యులు కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.కార్యక్రమంలో యునివర్సిటీ విద్యార్థి సంఘం నాయకులు వాడపల్లి నవీన్ , మోహన్, వంశీ శిరీష, కావ్య, నవ్య తదితర విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.



# గణేష్ నిమజ్జన శోభయాత్ర ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలి

మొదటి పేజి తరువాయి

జిల్లా కేంద్రంలోని కమాండ్ కంట్రోల్ రూం నుంచి అధికారులు నిరంతరం పర్యవేక్షించనున్నారు. ఇప్పటికే జిల్లాలోని అన్ని గణేష్ విగ్రహాలు, మండపాలకు జియో ట్యాగింగ్ చేసిన పోలీసులు తమకు కేటాయించిన నంబర్లతో శోభయాత్ర ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు తీసుకోనున్నారు. నల్లగొండ పట్టణ కేంద్రంలోని 9 అడుగుల లోపు విగ్రహాలు నల్లగొండ పట్టణంలోని వల్లభరావు చెరువు వద్ద నిమజ్జనం ఏర్పాటు చేయడం జరిగింది. 9 అడుగుల పై బడిన విగ్రహాలు 14వ మైలురాయి వద్ద నిమజ్జనం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. నిమజ్జనం సందర్భంగా ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిఘా పెట్టామని తెలిపారు.

**సిసి టివి కెమెరాల పర్యవేక్షణలో శోభయాత్ర**

జిల్లాలోని పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రధాన రహదారులు నల్గొండ పట్టణంతో పాటు మిర్యాలగూడ మరియు దేవరకొండ వంటి ప్రధాన పట్టణాలలో గణేష్ నిమజ్జన శోభయాత్రను 24 గంటలు జిల్లా పోలీసు కార్యాలయం కమాండ్ కంట్రోల్ పర్యవేక్షిస్తుంది. జిల్లా వ్యాప్తంగా పోలీస్ శాఖ తరపున నేను సైతం, కమ్యూనిటీ పోలిసింగ్ ద్వారా మా ప్రాజెక్టు కింద ఏర్పాటు చేసిన సుమారు 1660 సిసి టివి కెమెరాలను ఆయా పోలీస్ స్టేషన్లకు అనుసంధానం చేశామని అన్నారు.

**నిమజ్జన ప్రాంతాల్లో ఏర్పాట్లు పూర్తి**

జిల్లాలోని ప్రధాన నిమజ్జన ప్రాంతాలైన నల్గొండ పట్టణంలోని వల్లభరావు చెరువు, మూసి నది, 14వ మైలు రాయి మిర్యాలగూడ, వాడపల్లి, నాగార్జునసాగర్, దయ్యాలగండి, అడవిదేవులపల్లి, దేవరకొండ కొండబీమనపల్లి, డిండి వద్ద పోలీసు శాఖ భారీ బందోబస్తు ఏర్పాటు చేసి పోలీసు పికెట్లు ఫ్లడ్ లైట్లు, క్రేన్లు ఏర్పాటు చేశామని నిమజ్జనం జరిగే ప్రాంతాల్లో గజ ఈతగాళ్లను అందుబాటులో ఉన్నారు. ఎక్కడ ఏలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవడంతో పాటు జిల్లాలో ఏ ప్రాంతానికి వెళ్లిన ఐదు నుంచి పది నిమిషాల వ్యవధిలో పెట్రో వాహనాలు, బ్లూకోట్స్, సంబంధిత పోలీసు అధికారులు అప్రమత్తమయ్యేలా ఆన్‌లైన్ విధానంలో భద్రతను పర్యవేక్షిస్తున్నారు.

**పట్టణ కేంద్రంలో ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ట్రాఫిక్ డైవర్షన్ :**

16వ తేది సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రజలు, వాహనదారులకు శోభయాత్ర సందర్భంగా ట్రాఫిక్ అంతరాయం కలగకుండా శోభయాత్ర నిర్వహించే మార్గం గుండా ట్రాఫిక్ డైవర్షన్ ఏర్పాటు చేయడం జరిగింది. వినాయక ఉత్సవ కమిటీ నిర్వాహకులు శోభ యాత్రకు నిర్దేశించిన మార్గం గుండా వెళ్తూ ట్రాఫిక్ అంతరాయం కలగకుండా పోలీసు వారికి సహకరించాలి.

16వ తేది సోమవారం రోజున పట్టణ కేంద్రంలోకి వచ్చే ప్రజలకు విజ్ఞప్తి

జెఎం గౌడ్ ఎక్స్‌రోడ్డు హాలియా-దేవరకొండ వచ్చే వాహనదారులు హైద్రాబాద్‌కు ఈద్గా వయా మునుగోడు బై పాస్ మీదుగా మళ్లించనైనది.

హైద్రాబాద్ నుంచి మిర్యాలగూడ వెళ్లే వాహనాలు నార్కట్‌పల్లి నకిరేకల్ వయా తిప్పర్తి మీదుగా మిర్యాలగూడ మళ్లించనైనది.

మిర్యాలగూడ నుంచి హైద్రాబాద్ వెళ్లే వాహనాలు తిప్పర్తి, నకిరేకల్, నార్కట్‌పల్లి మీదుగా హైద్రాబాద్ వైపు మళ్లించనైనది.

నిమజ్జన భద్రత కోసం 950 మంది సిబ్బంది

గణేష్ నిమజ్జన శోభయాత్ర సందర్భంగా జిల్లా పోలీసు శాఖ భారీ భద్రతను ఏర్పాటు చేసింది. జిల్లాలో ఒక ఎస్పీ. ఇద్దరు ఏ ఎస్పీ, ఆరుగురు డిఎస్పీలు, 28 మంది సిఐలు, 70 మంది ఎస్ఐలు, 620 మందికి పైగా ఏఎస్ఐలు, కానిస్టేబుళ్లు, హోంగార్డులు, ఏఆర్ సిబ్బంది మరియు 250 మంది ట్రైనీ కానిస్టేబుళ్లు బందోబస్తు విధులు నిర్వహించనున్నారు.

శోభయాత్రలో పాల్గొనే భక్తులు పాటించాల్సిన నిబంధనలు

శోభయాత్ర జరిగే ప్రాంతాలలో యాత్ర జరిగేటప్పుడు ట్రాఫిక్ డైవర్షన్ ఉంటాయి. కాబట్టి ప్రజలు దానికి అనుకూలంగా సిద్ధం కావాలి. గణపతి విగ్రహాలను తీసుకొని వెళ్లే వాహనాలను చెకప్ చేయించుకోవాలి.

మద్యం తాగి వాహనాలను నడపరాదు.

మద్యం తాగి వాహనాలు నడిపే వారిపై ఆల్కా మీటర్ పరీక్షలు జరపబడును

మద్యం తాగి ఉన్నట్లయితే వారిపై చర్యలు తీసుకోబడును.

డిజెలకు ఎట్టి పరిస్థితులలో అనుమతి లేదు

టపాకాయలు కాల్చరాదు

మహిళలు, విలువైన వస్తువులు ధరించకుండా ఉంటే మేలు

ఊరేగింపులో చిన్న పిల్లలు తప్పిపోయే అవకాశం ఉంటుంది. కాబట్టి తగు జాగ్రత్తలు తీసుకోవాలి. నిమజ్జనం జరిగే ప్రాంతంలో చెరువులు, కాలువల వద్ద చిన్న పిల్లలు అనుమతించబడరు.

ప్రజలు పోలీసులకు సహకరించి శోభయాత్ర విజయవంతంగా పూర్తయేటట్లు చూడాలి.

నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

జిల్లాలో గణేష్ నిమజ్జన శోభయాత్ర ప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్ని చర్యలు తీసుకున్నాం. ఇందుకోసం పోలీసు శాఖ ప్రత్యేకంగా నిర్వాహకులకు ఇప్పటికే పలు సూచనలు తెలపడం జరిగింది. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

నల్లగొండ వార్త



## దైవభక్తితో మానసిక ప్రశాంతత : దైద

**కట్టంగూర్, సెప్టెంబర్ 14,(ప్రభాతవార్త**



దైవభక్తితో మానసిక ప్రశాంతత చేకూరుతుందని టిపిసిసి నాయకులు దైద రవీందర్ పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి మండలంలోని పామన్ గుండ్లలో ఏర్పాటుచేసిన గణేషు విగ్రహం వద్ద దైద రవీందర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దైవభక్తిని కలిగివుండాలన్నారు. అనంతరం అన్నదాన కార్య క్రమాన్ని ప్రారంభించారు. ఈకార్యక్రమంలో గ్రామశాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కనుకుల వెంకటరెడ్డి, గుజ్జుల శంకర్‌రెడ్డి,బొందు సైదులు, ఎలిజాల శ్రీను, యూత్ కాంగ్రెస్ నాయకులు బందారు ఆనంద్, కమిటీ సభ్యులు బందారు చంద్రు, వెంకన్న, రవి, ఉపేందర్, గిరి, కుమార్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

**మునకుంట్లలో...** మునుకుంట్ల వివేకానంద యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణేష్ ఉత్సవాలలో భాగంగా 8వ రోజు బీజేపి కట్టంగూర్ మాజీ మండల అధ్యక్షులు ముదుసు బిక్షపతి అనిత దంపతులు కుటుంబ సమేతంగా ఆ ముందుపూజల గణపతికి ప్రత్యేక పూజ నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముదుసు రామస్వామి కౌసల్య దంపతులు, గండమల్ల సునీత,ప్రకాష్, శృతి, గణేష్ పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ హిందీ దివాస్

**కట్టంగూర్,సెప్టెంబర్ 14,(ప్రభాతవార్త**

జాతీయ హిందీ దినోత్సవాన్ని శనివారం మండలకేంద్రంలోని జడ్పీ హైస్కూల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు హిందీ టిఎల్ యం మేళాను ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రధానోపాధ్యాయులు అంబటి అంజయ్య మేళాను ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ హిందీ భాషా దినోత్సవంను ప్రతి సంవత్సరం సెప్టెంబరు14న జరుపుకుంటామని భారత జాతీయోద్యమంలో అఖిల భారతాన్ని జాగృతం చేసి, ఏకతాటిపై నడిపేందుకు హిందీ భాష ఆనాడు దోహద పడినందున గాంధీజీ స్ఫూర్తితో 1949 సెప్టెంబరు 14న రాజ్యాంగంలోని 351 వ అధికరణం 8వ షెడ్యూల్‌లో హిందీని కేంద్ర ప్రభుత్వ అధికార భాషగా గుర్తిస్తూ పొందుపరిచారన్నారు. ఈకార్యక్రమంలో హిందీ ఉపాధ్యాయులు మహాలక్ష్మి



,కసిరెడ్డి నర్సింహరెడ్డి, గఫూర్, సనంద, తేజ, కనకదుర్గ, కొంక ఆంథోని, చిన్న శ్రీనివాస్, చిన్న చంద్రయ్య, లోహిత్, పంతంగి విఠల్‌కుమార్, బి.నీరజ, జయమ్మ, సాహెద తదితరులు పాల్గొన్నారు.

## కట్టంగూర్‌లో ఘనంగా ఏకాదశి మహాయజ్ఞం

**కట్టంగూర్, సెప్టెంబర్ 14,(ప్రభాతవార్త**



మండలకేంద్రంలోని సుప్రసిద్ధ శ్రీలక్ష్మీనారాయణ స్వామి వారి ఆలయంలో ఏకాదశి పర్వదినోత్సవం సందర్భంగా శనివారం శ్రీ లక్ష్మీ నారాయణస్వామి వారి ఏకాదశి మహాయజ్ఞంతోపాటు గణేష్ హోమం కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈమహాయజ్ఞ కార్యక్రమాన్ని ఆలయ పూజారి శ్రీరామదుగు శ్రీనివాసశర్మ ఆధ్వర్యంలో వేదమంత్రోచ్ఛరణల మధ్య శాస్త్రోక్తంగా నిర్వహించారు. తొలుత శ్రీలక్ష్మీనారాయణస్వామి వారికి మూల విరాట్ కు ప్రత్యేక పూజలు చేసిన అనంతరం శ్రీలక్ష్మీనారాయణ స్వామివారి ఉత్సవ విగ్రహాలు, శ్రీకనకదుర్గ అమ్మవారు, శివలింగంతో పాటు హనుమాన్ విగ్రహాలకు పంచామృత అభిషేకాలు నిర్వహించారు. అనంతరం లక్ష్మీనారాయణ స్వామివారి ఏకాదశి మహా యజ్ఞాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మీలా వేణుమాధవ్ దంపతులు, సీనియర్ జర్నలిస్టు ఇల్లెందుల గోపీనాథ్, గుండు స్వరూప, భక్తులు పాల్గొన్నారు.

## ఎంపిఓగా చింతమల్ల చలపతి

**కట్టంగూర్, సెప్టెంబర్ 14,(ప్రభాతవార్త**



కట్టంగూర్ ఎంపిడిఓ కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న చింతమల్ల చలపతి మండల ఇన్‌ఛార్జి పంచాయతీ అధికారిగా పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈఈసందర్భంగా చలపతిని ఎంపిడిఓ పెరుమాళ్ల జ్ఞానప్రకాశ్‌తోపాటు మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులు ఐ.పెద్దయ్యలతోపాటు ఇతర కార్యదర్శులు, మండల పరిషత్ సిబ్బంది చలపతిని ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు వడ్లకొండ అశోక్‌గౌడ్,లింగస్వామి, వెంకటేశ్వర్లు, శేఖర్, కంప్యూటర్ ఆపరేటర్లు గోవింద్,లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

## ఓటరు జాబితా తప్పుల తడక

..తొలగించని మృతుల పేర్లు

...గంట జగదీష్ యాదవ్

**చింతపల్లి,14సెప్టెంబర్,(ప్రభాతవార్త:**



చింతపల్లి మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అభ్యంతరాల ఓటరు జాబితా తప్పుల తడకగా ఉందని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గంట జగదీష్ యాదవ్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఓటు జాబితాలో అనేక సమస్య లు ఉన్నాయని,పది సంవత్స రాల క్రితం చనిపోయిన వారి ఓట్లు ఇంకా తీసివేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.స్థానికంగా గ్రామంలో నివాసంలేనివారికి కూడా ఓట్లు ఉన్నాయని తెలిపారు,ఒక్కొక్కరికి రెండేసి ఓట్లు ప్రచురణ జరిగిందని అన్నారు. ఈ మేరకు నిర్దిష్టమైన మార్గదర్శకాలను రూపొందించడానికి గ్రామ పంచాయతీ బృందంతో సమావేశమై ఇంటింటికి ఓట్లు సర్వే చేస్తూ నిజమైన నిర్ధారణ చేసి నకిలీ ఓట్లును తొలగించాలని జగదీష్ యాదవ్ అన్నారు.

## సంస్థాన్‌లో తప్పిన పెను ప్రమాదం

**సంస్థాన్‌నారాయణపురం, సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త**

సంస్థాన్‌నారాయణపురం పట్టణంలోని కమాన్ వద్ద ఆర్టీసి బస్సు వెళ్తున్న సమయంలో కమాన్‌లో మోటార్ సైకిల్ ఇరుక్కున్న సంఘటన శనివారం చోటు చేసుకుంది. బస్సు, కమాన్‌కు మధ్యలో మోటార్ సైకిల్ ఇరుక్కోవడంతో మోటార్ సైకిల్‌పై వెళ్తున్న ఇద్దరు వ్యక్తులు ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. రోడ్డుపై ప్రయాణించే ప్రతి ఒక్కరు తగు జాగ్రత్తలు పాటించాలని ప్రజలు కోరుతున్నారు.

# దేశం గర్వించదగ్గ నేత కామ్రేడ్ ఏచూరి సీతారాం

చింతలపాలెం సెప్టెంబర్ 14 ప్రభాతవార్త



ఒక్కరోజైనా ఒక్కసారైనా కమ్యూనిస్ట్‌గా బ్రతుకు నేస్తమా.. ఆ గొప్ప మీకు తెలుస్తుంది మిత్రమా ...వర్గ రహిత స్వర్గం అది నేస్తమా.. అచట మానవత విలసిల్లు ను మిత్రమా.. అంటూ ఏచూరి పలికిన కావ్యం స్మరించుకుంటూ.. దేశం గర్వించదగ్గ నేత కామ్రేడ్ ఏచూరి సీతారాం అని, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక కృషి చేయాలని సిపిఎం జిల్లా కమిటి సభ్యులు పల్లె వెంకటరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీతారాం మరణం దేశ రాజకీయాలకు తీరని లోటని పేర్కొన్నారు. ఏచూరి పోరాటాలు ఎప్పటికీ స్ఫూర్తిదాయకమే అన్నారు.విద్యార్థి దశ నుంచే రాజకీయాల్లోకి అడుగు పెట్టి దాదాపు నాలుగు దశాబ్దాలకు పైగా జాతీయ రాజకీయాల్లో ఆయన క్రియాశీలకంగా వ్యవహరించారని తెలిపారు. ఆయన లేని లోటు పూడ్చలేనిదని పేర్కొన్నారు. లౌకికవాదం, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్యం కోసం ఏచూరి నిరంతరం పోరాడారన్నారు. శ్రామికులు, రైతుల కోసం నిరంతరం పోరాటం చేసిన నేత ఏచూరి అన్నారు. 12 సంవత్స రాలు పార్లమెంట్‌లో భారతదేశంలో ఉన్న బడుగు, బలహీన వర్గాలు రైతు కార్మిక, కర్షక సమస్యలపై చర్చించి చట్టాలు చేయడంలో కీలకపాత్ర పోషించాడని, 2015లో సిపిఎం పార్టీ ఆలిండియా కార్యదర్శిగా పని చేస్తూ ఉభయ కమ్యూనిస్ట్ ప్రజా సంఘాల బలోపేతం కోసం ఎంతో కృషి చేశాడని తెలిపారు. పెన్షన్ ప్రైవేటీకరణలో భాగమే నూతన పెన్షన్ విధానమని దానిని తొలగించే వరకు పోరాటాలకు ఊతమందించాడన్నారు. సంపద కొద్ది మంది చేతిలో కేంద్రీకృతమయ్యే ఫాసిస్ట్ విధానాలు దేశ ప్రజలకు ప్రమాదకరమని హెచ్చరించాడు. ఇలాంటి ఎన్నో పోరాటాలుచేసి పేద ప్రజల పక్షాన నిలబడిన గొప్ప నాయకుడిగా ఎదిగిన కామ్రేడ్ ఏచూరికి జోహార్లు...జోహార్లు నినాదాలు పలికారు. ఈ కార్యక్రమంలో మేళ్లచెరువు మండలకార్యదర్శి వట్టెపు సైదులు, హుజూర్‌నగర్ మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్, చింతలపాలెం మండల కార్యదర్శి కందుల సుందర మౌళీశ్వరరెడ్డి, గ్రామ కార్యదర్శి జంగాల పుల్లయ్య, సిపిఎం మండల నాయకులు జానిమియా, రామిరెడ్డి, మస్తాన్, రామయ్య, వెంకటేశ్వర్లు, వీరబాబు, గోవిందరెడ్డి, భాస్కర్‌రెడ్డి, శ్రీను, నరేంద్రబాబు, అజీమ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మహత్య యత్నమా.. ప్రమాదవశాత్తు జరిగిందా...ఉపాధ్యాయుల వేధింపులే కారణమా..!

మద్దిరాల, సెప్టెంబరు 14 ప్రభాతవార్త:



మండల కేంద్రంలో కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థి పాఠశాల భవనం పై నుంచి కింద పడి తీవ్ర గాయాలైన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళ్లితే మహుబూబాద్ జిల్లా చిన్న గూడురు మండలం ఉగ్గంపల్లి గ్రామానికి చెందిన భీసు గీతిక తండ్రి మురళి ఆరవ తరగతి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల ఆరవ తరగతి చదువుతున్నది. శుక్రవారం తెల్లవారుజామున పాఠశాల భవనం పై నుంచి కిందపడి తీవ్ర గాయలయ్యాయి. ఈ విషయాన్ని పాఠశాల ఉపాధ్యాయులు బయటకు తెలియకుండా గోప్యంగా ఉంచి చికిత్స నిమిత్తం సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించగా విషయం తెలుసుకున్న తండ్రి మురళి ఇది ఉపాధ్యాయుల వేధింపుల కారణమ.ని ఆరోపించారు. ఇది ఉపాధ్యాయుల వేధింపుల కారణంగానే భవనం పై నుంచి పడిందని అన్నారు. ఉపాధ్యాయులు జరిగిన సంఘటనను గోప్యంగా ఉంచడం పలు అనుమానాలకు దారి తీస్తుందని పలువురు అంటున్నారు.

## తెలంగాణ ఉద్యమ నేత జిట్టాకు కొవ్వొత్తుల నివాళులు

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:



మండల పరిధిలోని తాజ్పూర్ గ్రామంలో శనివారం జిట్టా పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని స్టార్ యూత్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా డాక్టర్ రేఖల శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ.. రాష్ట్రానికి జిట్టా చేసిన సేవలు ప్రభుత్వం గుర్తించి ప్రజాభిప్రాయం మేరకు భువనగిరిలో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. నేడు జరగబోయే దశదిన కర్మ కార్యక్రమానికి ఉద్యమ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## కరెంటు షాక్ తగిలి పాడి గేదె మృతి

తుర్కపల్లి ప్రభాతవార్త:



కరెంటు షాక్ తగిలి పాడి గేదె మృతి చెందిన సంఘటన తుర్కపల్లి మండలం వెంకటాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన కొడపాక వెంకట పాపయ్య తన పాడి గేదెను మధ్యాహ్నం తన బావి వద్ద మేపుతుండగా కరెంటు స్తంభంపైన వైరు తెగిపడి కరెంటు షాక్‌తో గేదె అక్కడికక్కడే మృతి చెందింది. నిరుపేద కుటుంబానికి చెందిన కొడపాక వెంకట పాపయ్యకు చెందిన రూ.లక్ష విలువ గల పాడి గేదె మృతి చెందడంతో ఆయనను ప్రభుత్వపరంగా ఆర్థిక సహాయాన్ని అందజేసి ఆదుకోవాలని గ్రామ మాజీ సర్పంచ్ కల్లూరి ప్రభాకర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ముత్యాలమ్మ జాతరకు పటిష్ట బందోబస్త్

### - జాతర ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

### - ఎస్పీ సన్ ప్రీత్‌సింగ్

హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 14 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ పాత తాలుకా కేంద్రంలో నేడు నిర్వహించనున్న ముత్యాలమ్మ జాతరకు ప్రత్యేక పటిష్ట బందోబస్త్‌ను ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ సన్ ప్రీత్‌సింగ్ అన్నారు. శనివారం హుజూర్‌నగర్‌లోని ఊరచెరువు ప్రాంతంలో ముత్యాలమ్మ గుడి వద్ద ఏర్పాట్లను పరిశీలించి స్థానిక పోలీసులకు పలు సూచనలు, సలహాలు ఇ చ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతరను ప్రశాంతంగా శాంతియుతంగా జరుపుకోవాలని సూచించారు. జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా పోలీస్ సిబ్బందితో పటిష్ట బందోబస్_ ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. బందోబస్త్‌లో భాగంగా ట్రాఫిక్, రక్షణ కల్పించడం కోసం ఒక అడిషనల్ ఎస్పీ, ఒక డిఎస్పీ, 5 గురు సిఐలు, 8 మంది ఎస్ఐలు, 42 మంది ట్రైనీ పిసిలు, 72 మంది మహిళ కానిస్టేబుళ్లు, 46 మంది ఇతర పోలీస్ సిబ్బం దిని ఏర్పాటు చేశామని తెలిపారు. జాతరకు వచ్చే భక్తులు పోలీస్ సిబ్బందికి సహకరించి ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా సహకరించాలని గుడి వద్ద క్యూ పద్ధతిని పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి, సిఐ జి.చరమందరాజు, ఎస్ఐ ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## గణనాధుని వద్ద ప్రత్యేక పూజలు

కొండమల్లేపల్లి, సెప్టెంబరు 14 ప్రభాతవార్త:



స్థానిక సాగర్ రోడ్డులో గల వాసవీమాత ఆలయంలో ఆర్యవైశ్య సంఘం, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని ముందు శనివారం సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం పట్టణాధ్యక్షుడు సముద్రాల ధనయ్య, తేరటిపల్లి విఠల్, జిన్నం రాంమూర్తి, ముచ్చర్ల కరుణాకర్, మారం వెంకటేశ్వర్లు, తడకమళ్ల శ్రీనివాస్, తేరటిపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు. ´శులు, అరకంటి ఆంజనేయులు, వెంకటయ్య, ఏర్పుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మదర్ డైరీ చైర్మన్‌గా ఎన్నికైన గుడిపాటికి రాజాపేట కాంగ్రెస్ సత్కారం

రాజాపేట ప్రభాతవార్త:

మదర్ డైరీ చైర్మన్‌గా ఎన్నికైన గుడిపాటి మధుసూదన్ రెడ్డిని శనివారం రాజాపేట కాంగ్రెస్ నాయకులు, ప్రతినిధులు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సారాధ్యంలో రాజాపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సిల్వేరు బాలరాజు గౌడ్, మాడోత్ విఠల్ నాయక్, మదర్ డైరీ డైరెక్టర్ గొల్లపల్లి రామ్ రెడ్డి, మోత్కుపల్లి ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ప్రధాన కార్యదర్శి మసిరెడ్డి సురేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.



# భక్తి శ్రద్ధలతో వినాయకునికి పూజలు..వాడవాడల్లో భక్తి పరవశ్యం

## -పలు చోట్ల అన్నదానం

మిర్యాలగూడ, సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త)

వినాయక చవితి సందర్భంగా మండలంలోని ఊరువాడవాల్లో అందమైన మండపాలలో ప్రతిష్టించిన వినాయక విగ్రహాలకు భక్తులుభక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నారు. వినాయకమండపాలను విద్యుత్ దీపాలతో అలంకరించడంతో పాటు రాత్రివేళ దేదీప్యమానంగావెలిగిపోతున్నాయి. మిర్యాలగూడ మండలం గోగువారిగూడెం గ్రామంలో యాదవ్ యూత్ అధ్వర్యంలో గణేష్ విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ క్యాక్రమంలో మాజీ ఉపసర్పంచ్ జంగా వెంకటయ్యయాదవ్, యాదవ్ యూత్ కమిటి సభ్యులు పగిడి సురేష్‌యాదవ్,జంగా సురేష్‌బాబు, బోగి గౌతమ్‌యాదవ్, పెద్దబోయిన నవీన్‌యాదవ్, జంగా ప్రశాంత్‌యాదవ్, పగిడి గోపియాదవ్, మేకల వినయ్‌యాదవ్, గౌని సందీప్‌యాదవ్, ఐతరాజు సాయి, వినయ్, చరణ్‌యాదవ్, జంగా త్రిదేవ్‌యాదవ్, పగిడి చరణ్‌యాదవ్, బొద్దు గోపిచంద్, గన్నెబోయిన శివ,అనంత్, మట్టిపల్లి నాగంాజు,రవిష్, పెద్దబ



ోయిన శ్రీను, కొండల్‌యాదవ్, అయితం రామకృష్ణ, జంగా రామయ్య, జంగ నర్సింహ్మ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మిర్యాలగూడ మండలం జంకుతండా గ్రామపంచాయతీ పరిధిలోని మాలోత్‌తండాలో శనివారం వినాయకుడికి ప్రత్యేక పూజలు,అన్నదానాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ 22వ వార్షిక వినాయక ప్రతిష్ట మహోత్సవాలు ఘనంగా నిర్వహించినట్లుఉత్సవ కమిటి సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.




## ఏచూరి ఆశయ సాధనకు కృషి చేయాలి

త్రిపురారం, సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త)

ప్రపంచ మేధావి, మార్క్సిస్ట్ సిద్దాంతకర్త, సిపిఎం జాతీయ ప్రధానకార్యదర్శి సీతారాం ఏచూరి ఆశయ సాధనకు కృషి చేయడమే అయనకు ఘనమైన నివాళి అనిసిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ లక్ష్మినారాయణ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సీతారాం ఏచూరి సంతాప సభలో అయనపాల్గొని ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి విప్లవ జోహార్లు అర్పించారు. అనంతరం అయన మాట్లాడుతూ భారత విప్లవోద్యమం ఒక విప్లవ వీరుని కోల్పోయిందని,ప్రపంచ కమ్యూనిస్టులను ఏకం చేసి ముందుకు నడిపిన గొప్ప మార్క్సిస్ట్ సిద్దాంతకర్త ఏచూరి అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు చేగోని సీతారాములు,మండల కార్యదర్శి దైద శ్రీను, మండల కమిటీ సభ్యులు కొప్పు వెంకన్న, గోగుల ఇద్దయ్య, లక్ష్మయ్య, అంజయ్య, రామచంద్రు, జానీ, వెంకన్న తదితరులున్నారు.

## ఫౌండేషన్ ద్వారా సామాజిక సేవలను విశ్వసపరుస్తాను



మిర్యాలగూడ, సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త)

సమాజాభివృద్దే లక్ష్యంగా బోగవెల్లి సునీత స్మారక ఫౌండేషన్ ద్వారా అవదలో ఉన్న వారికి అవన్న హస్తమందిస్తూ సామాజిక సేవలను విస్తృత పరుస్తానని ఫౌండేషన్ చైర్మన్ బోగవెల్లి ) అన్నారు. మిర్యాల గూడ మండలం శ్రీనివాస్ నగర్ గ్రా మానికి చెందిన నిరుపేద మహిళా రాయుడు లక్ష్మి తీవ్ర అనారోగ్యంతో బాధపడుతుండగా అమె వైద్య ఖర్చు నిమిత్తం రూ.20వేలఆర్థికసహాయాన్ని శనివారం అందజేశారు. అదే విధంగా గ్రామానికి చెందిన వల్లరపు సత్యనారాయణ వైద్య ఖర్చుల నిమిత్తం10వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జీవితంలో ఎంత సంపాదించామనే కంటే సంపాదించిన దాంట్లో ఎంతమందికి సహాయపడ్డామనేది ముఖ్యమని, అదే విధంగా గ్రామస్తులందరి సహకారంతో వారు అభ్యున్నతికి తనవంతు సహాయసహకారాలు ఎల్లవేళలా ఉంటాయన్నారు. ఈ సందర్భంగా అయనను పలువురు అభినందించారు.

## ప్రతి ఒక్కరూ వినాయక ఉత్సవాలను భక్తిశ్రద్దలతో జరుపుకోవాలి

మిర్యాలగూడ, సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త)



ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్దలతో వినాయక చవితి ఉత్సవాలను జరుపుకోవాలని పట్టణ బిఆర్ఎస్ అధికారప్రతినిధి పిన్నబోయిన శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. శనివారం పట్టణంలోని బాపూజీనగర్‌లోని బొడ్రాయి ఉత్సవకమిటి అధ్వర్యంలో గణేష్ విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిఅనంతరం సుమారు 800మంది భక్తులకు అన్నదానం నిర్వహించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అన్నదానం మహా గొప్పదానమన్నారు. ఈ కార్యక్రమంలో అవుల పెద్ద మల్లయ్య, చిన్న మల్లయ్య, కొండల్‌గౌడ్, బాలకృష్ణ, దేవరింటి నరేష్, భీమరాజు, నవీన్, అవుల నరేష్, డి.స్వామి, అవుల బాలు, కూరగాయల శ్రీనివాస్, ఉపేంద్ర, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుపై అసత్య అరోపణలు చేసిన కౌశిక్‌రెడ్డిని వెంటనే అరెస్ట్ చేయాలి

### -టిడిపి రాష్ట్ర నాయకులు రాములుయాదవ్

వేములపల్లి, సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త)



తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబుపై నిరాధారణమైన అరోపణలు చేసిన టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిని వెంటనేఅరెస్ట్ చేయాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు జడ రాములుయాదవ్ వేములపల్లి పోలీస్‌స్టేషన్‌లో శనివారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ చంద్రబాబుపై చేసిన అరోపణను తీవ్రంగా ఖండించారు. ప్రాంతీయ విబేధాలు రెచ్చగొట్టే విధంగావ్యాఖ్యలు చేసిన పాడి కౌశిక్‌రెడ్డి శాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. కౌశిక్‌రెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలనిపోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. అయన వెంట టిడిపి నాయకులు ఎస్‌కె రసూల్, అనంతరెడ్డి, జడ మల్లేష్, దైద రాజు, వి.రమేష్, జి.వెంకన్నలున్నారు.

## దాతల సేవలు అభినందనీయం

త్రిపురారం, సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త)



సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలైన పండుగలు శాంతియుతంగా, ప్రశాంతంగా జరుపుకోవాలని, అందుకు సహరించిన నిర్వాహకుల దాతల సేవలు అభినందనీయమని ఎస్ఐ వై.ప్రసాద్ అన్నారు. శనివారం మండలకేంద్రంలో సాగర్‌రోడ్డులో ఏర్పాటు చేసినవినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా దాతల సహకారంతో ఏర్పాటు చేసిన మహా అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలను ప్రభుత్వ నిబంధనల మేరకు, శాంతిభద్రతల వివాదం కలగకుండా ఎలాంటి అల్లర్లు జరగకుండా నిర్వాహకులు సహకరించాలని, శోభాయాత్రలో డిజేలని వినియో గించ ాదన్నారు. అదే విధంగా స్థానిక విద్యానగర్‌కాలనీలో,రామాలయం సమీపంలో సరయువాటర్‌ప్లాంట్ వద్ద ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద దాతల సహకారంతో నిర్వహిస్తున్న మహాఅన్నదాన ప్రసాదవితరణ కార్యక్రమాన్ని మండల కాంగ్రెస్ అధ్యక్షులు ముడిమాళ్ల బుచ్చిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనుముల శ్రీనివాస్‌రెడ్డి, స్థానిక తాజామాజీ సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డిలు పాల్గొని కార్యక్రమాలను ప్రారంభించారు. అనుముల శ్యాంసుందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మజ్జిగ వెంకటరెడ్డి,పివి రవి, ధనావత్ వెంకట్,దస్తగిరి తదితరులున్నారు.

## రూ.90వేలు పలికిన గణేష్ లడ్డు

మిర్యాలగూడ, సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త)



మిర్యాలగూడ పట్టణంలోని వాసవీకాలనీలో గణేష్ నవరాత్రి వేడుకలు వైభవంగా జరుగుతున్నాయి, వేడుకల్లో భాగంగా ఉత్సవకమిటి సభ్యులు శనివారం గణేష్ లడ్డుకి వేలం నిర్వహించగా గందె రాము అనే భక్తుడు రూ.90వేలకు వేలంలో దక్కించుకున్నాడు.డప్పు చప్పుళ్ల నడుమ లడ్డుని ఊరేగింపు జరిపి అందజేశారు.

## రిటైర్డ్ హోంగార్డ్ సీతారాములును సన్మానించి జిల్లా ఎస్‌పి, ఎస్పీలు



మిర్యాలగూడ, సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త)

మిర్యాలగూడ రూరల్ పోలీస్‌స్టేషన్‌లో హోంగార్డుగా విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ పొందిన మీసాల సీతారాములనుశనివారం జిల్లా ఎస్‌పి శరత్‌చంద్రపవార్, ఏఎస్పి రాములునాయక్‌లు ఘనంగా సన్మానించారు. 36ఏళ్లుగా బాధ్యతాయుతంగా పోలీస్‌విధులు నిర్వహించిన సీతారాములను అభినందించారు. ఉద్యోగ విరమణ అనేది ప్రతి ఉద్యోగికిసహజమని, విరమణ తర్వాత కూడాసమాజ శ్రేయస్సు కోసం పనిచేయాలని ఎస్‌పి అన్నారు. అనంతరం గౌరవప్రదంగా పోలీస్ వాహనంలో సీతారాములు స్వగ్రామంసూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలంలోని కల్మల్‌చెర్వు ఇంటి వద్దకు చేర్చారు. ఈ కార్యక్రమంలో అర్ఐ నరేష్, సిఐలు, ఎస్ఐలుపాల్గొన్నారు.

## దాతల ఔదార్యం సద్వినియోగం చేసుకోవాలి

మిర్యాలగూడ, సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త)



ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి విద్యార్థుల సంక్షేమం కోసం దాతల ఔదార్యం సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ బాలాజీనాయక్ అన్నా రుశని వారం మోడల్ అమ్మఒ దర్మ పాఠ శాలగా ఎంపికైన ఉన్నత పాఠశాలకు నెల్లూరుకు చెందిన విజ్ఞాన ప్రచురణ సంస్థ రూ.38వేలవిలువైన 365 లైబ్రరీ పుస్తకాలు అందించడం పట్ల హర్షం వ్యక్తం చేసి మాట్లాడారు. శాస్త్రవేత్తలు, రచయితలు, జాతీయ నాయకుల, జీవితవిశేషాలతో పాటు శాస్త్రీయ సాంకేతిక విజ్ఞానం పెంపొందించే పుస్తకాలు లైబ్రరీలో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. విద్యార్థులకు పిరియడ్‌పుస్తక పఠనం చేసే విధంగా ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు వియకుమారి, ఉపాధ్యాయులుతదితరులు పాల్గొన్నారు.

## అధికారులు పట్టించుకోకపోయినా...స్పందించిన యువజన నాయకుడు

పెన్‌పహాడ్,14సెప్టెంబర్,ప్రభాతవార్త:

మండల కేంద్రంలో వ్యవసాయ కార్యాలయం ఎదురుగా ఉన్న అతిపెద్ద గుంత ప్రయాణికులపాలిట యమగండంగా మారింది. ఈ విషయమై ప్రజా ముచ్చటలో పలు కథనాలు ప్రచురితమైనా సంబందిత అధికారులకు చీమకుట్టినట్లయినా లేకపోవడం గమనార్హం.గత 3 నెలలుగా ఎన్నో ప్రమాదాలు జరిగి ద్విచక్రవాహనదారులు గాయాలపాలు కావడం జరిగింది.ఈ విషయాలన్నీ గమనించిన మండల కేంద్రానికి చెందిన అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు ఆరె ప్రభాకర్ స్వచ్ఛందంగా స్పందించి శనివారం అట్టి గుంతలను జెసిబి సహాయంతోమట్టి పోయించి పూడిపించారు. స్వచ్ఛందంగా స్పందించి సమాజ బాధ్యతలను నెరవేర్చిన ఆరె ప్రభాకర్‌ను గ్రామస్తులు వాహనదారులు ప్రశంసించారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి శాశ్వతమైన మరమ్మత్తులు చేపట్టాలని స్థానికులు ,వాహనదారులు కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో జెసిబి సాయి ,తదితరులు ఉన్నారు.



## సూర్యాపేట వార్త

## మర్రిపెల్లి వెంకయ్య జీవితం స్ఫూర్తిదాయకం

### సంతాప సభలో మల్లు నాగార్జునరెడ్డి

పెన్‌పహాడ్,14సెప్టెంబర్,ప్రభాతవార్త:



సిపిఎం సీనియర్ నాయకులు మర్రిపెల్లి వెంకయ్య జీవితం స్ఫూర్తిదాయకమని సిపిఎం జిల్ల కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు.శనివారం మండల పరిధిలోని చీదెళ్ల గ్రామానికి చెందిన తెలంగాణ సాయుధ పోరాట యోధులు , సీనియర్ కమ్యూనిస్ట్ నాయకుడు మర్రిపెల్లి వెంకయ్య సంతాప సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ అనేక త్యాగాలకు పోరాటాలకు నిలయమైన చీదెళ్ల గ్రామంలో నిరుపేద కుటుంబంలో పుట్టిన వెంకయ్య తన జీవితాంతం నమ్మిన సిద్ధాంతం కోసం పని చేశారన్నారు.కుటుంబ సభ్యులకు ఆయన కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని ఆశయాన్ని ఆస్తిగా ఇచ్చారని అన్నారు.మంచి వ్యక్తిత్వం గల వెంకయ్య ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు.ఈ సంతాప సభలో ప్రజా నాట్యమండలి కళాకారులు పాడిన విప్లవ గేయాలు ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి.సిపిఎం మండల కమిటి సభ్యులు మడ్డి అంజిబాబు అధ్యక్షతన జరిగిన ఈ సంతాప సభలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు,మేదరమెట్ల వెంకటేశ్వర్‌రావు, కోట గోపి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు, సిపిఎం జిల్లా కమిటి సభ్యులు దేవరం వెంకట్‌రెడ్డి, వీరబోయిన రవి, ధనియాకుల శ్రీకాంత్, పులుసు సత్యం, మిట్ట గడుపుల ముత్యాలు,కందాల శంకర్‌రెడ్డి, చిన్నపంగి నరసయ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రణపంగి కృష్ణ,మునగాల మండల కార్యదర్శి చందా చంద్రయ్య, బత్తుల జనార్ధన్,సిపిఎం గ్రామ కార్యదర్శి బొమ్మిడిరెడ్డి గోపిరెడినడ, మాజి సర్పంచ్ గుర్రం గోపాల్‌రెడ్డి,నాయకులు కొండమీది రాములు, జంపాల స్వరాజ్యం,ధనియాకుల శ్రీను, అంజనపల్లి పిచ్చమ్మ, వెన్న వెంకట్‌రెడ్డి,కొండమీది గోపయ్య,తాడూరు రాములు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాంరెడ్డి దామోదర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

### అన్నదాన కార్యక్రమాలు నిర్వహించిన మండల అధ్యక్షుడు సురేష్ రావు

పెన్‌పహాడ్,14సెప్టెంబర్,ప్రభాతవార్త:

మాజి మంత్రి ,సూర్యాపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ రాంరెడ్డి దామోదర్‌రెడ్డి జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తూముల సురేష్‌రావు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణి చేశారు.అనంతరం సత్య గార్డెన్స్‌లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల బాంధవుడు, జనహృదయ నేత రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అని , ఆయన పుట్టిన రోజు వేడుకలను మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజి జెడ్పీటిసి పిన్నని కోటేశ్వర్‌రావు, మండల ప్రధాన కార్యదర్శి ఆర్తి కేశవులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అనిరెడ్డి వెంకట్‌రెడ్డి,



నారాయణ ప్రవీణ్‌రెడ్డి,దొంగరి సైదులు, గజ్జెల సైదిరెడ్డి, ఒగ్గు దేవయ్య,గద్దల నాగరాజు, ఎర్రంశెట్టి వెంకటేశ్వర్లు,భూక్య శివనాయక్, ఒగ్గు రవి,భూక్య రాథోడ్, చనగాని రాంబాబు, కె.నాగరాజు, ఇటికాల శ్రీనివాస్, పిన్నని సందీప్, కొండేటి భిక్షంరెడ్డి, సద్దల నగేష్, కత్తి రవీందర్,జూకూరి గాంధీ, శ్రీనివాస:, సైదా ,కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజి మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

నూతనకల్,14సెప్టెంబర్,ప్రభాతవార్త:?



మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామంలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో మాజి మంత్రి ,టిపిసిసి ఉపాధ్యక్షుడు రాంరెడ్డి దామదర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పసుల అశోక్ యాదవ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి గ్రామ యువతకు క్రికెట్ కిట్ అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దామోదర్‌రెడ్డి ఇంకా ఎన్నో మంచి పదవులు పొందాలని,ప్రజలకు ఎంతో సేవ చేయాలని,వారు ఆయురారోగ్యాలతో సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు లింగాల రామచంద్రయ్యగౌడ్, నాయకులు పసుల రవి యాదవ్, చిర్ర శ్రీనాథ్ గౌడ్,నారగాని ఏక స్వామి గౌడ్, జలగం గౌతమ్‌గౌడ్,కొంగల నరేష్ యాదవ్,లింగాల గోపి గౌడ్, అనంతుల నాగయ్య,లింగాల మల్లేష్,లింగాల సందీప్,రాజు,ప్రశాంత్, గణేష్,గుర్రం వాసు,పాల్గొన్నారు.

## అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది

పెన్‌పహాడ్,14సెప్టెంబర్,ప్రభాతవార్త:?



అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని కాంగ్రెస్ పార్టీ టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి ,మాజి మార్కెట్ చైర్మన్ తూముల భుజంగరావు అన్నారు.శనివారం మండల కేంద్రంలో నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులందరూ భక్తి శ్రద్ధలతో శాంతియుతంగా పూజ నిర్వహించుకోవాలని సూచించారు. అన్నదాన కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.అనంతరం నిర్వాహకులు తూముల భుజంగరావును రంగినేని లక్ష్మీకాంతరావు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో నాయీ బ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షులు సన్నాయిల సైదులు , సంఘం గ్రామశాఖ అధ్యక్షులు పేరూరి పురుషోత్తం, సంఘం నాయకులు పేరాల శేఖర్, పేరూరి వెంకటేష్, పేరాల మురళి, పేరాల రాజు, సన్నాల రమేష్,పేరాల నాగేందర్,సన్నాయిల సుదర్శన్, కటోజు శబరి నాథ్,పాలుగున కోటేశ్వర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

## సాయుధ పోరాట స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్వహించాలి

పెన్‌పహాడ్,14సెప్టెంబర్,ప్రభాతవార్త:?

భూమి కొరకు భుక్తికొరకు సైజాం దొరల భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా తెలంగాణ గడ్డమీద ఎర్రజెండా నాయకత్వంలో నడిచిన సాయుధ రైతాంగ పోరాటం ఫలితంగా పేదలకు భూములు పంచి గ్రామ స్వరాజ్యాలు నిర్మించిన ఘనత ఎర్ర జెండాకు ఉందని ,ఆ స్ఫూర్తితో ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు. పిలుపునిచ్చారు.పెన్‌పహాడ్ మండలం గాజుల మల్కాపురం , చీదెళ్ల గ్రామంలో సాయుధ పోరాట యోధుల స్మారక స్తూపాలకు ఎర్రజెండా పూలదండలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న కాలంలో అమరవీరుల స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మెదరమెట్ల వెంకటేశ్వర్‌రావు, మట్టిపల్లి సైదులు,రణపంగ కృష్ణ,దేవరం వెంకట్‌రెడ్డి,దనియాకుల శ్రీకాంత్, చినపంగి నర్సయ్య,చందా చంద్రయ్య,మడ్డి అంజిబాబు,గుర్రం గోపాల్‌రెడ్డి, బొమ్మిరెడ్డి గోపిరెడ్డి, కొండమీది రాములు, మోదుగు వెంకట్‌రెడ్డి,డాంగే ,వినోద్ కుమార్, సైదా,స్వరాజ్యం,తదితరులు పాల్గొన్నారు.



## నాగార్జున పాఠశాలలో అన్నప్రసాద వితరణ

నూతనకల్,14సెప్టెంబర్,ప్రభాతవార్త:?

మండల కేంద్రంలోని నాగార్జున ఉన్నత పాఠశాలలో శ్రీశ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శనివారం విద్యార్థిని విద్యార్థులకు ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులకు భక్త ప్రజలకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి విద్యార్థుల ఉన్నత చదువుల లక్ష్యసాధనకు ఆ భగవంతుడు ఎల్లప్పుడు తోడ్పాటు అందించాలని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి నైవేద్యాలు సమర్పించారు.అనంతరం మహాన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మారగాని వెంకట్‌గౌడ్ మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతోనే మనసుకు ప్రశాంతత లభిస్తుందని ,విద్యార్థులు భక్తి భావనను కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మారగాని విజయలక్ష్మి,ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు గుర్రం యాదగిరిగౌడ్, బిక్కి రామన్న గౌడ్, మతిన్,యశ్వంత్,రాజేశ్వరి,సౌమ్య,రాజేశ్వరి, మౌనిక, నవ్య, సునీత, అనూష,ప్రియాంక ,హేమలత,ప్రియాంక, పావని,విద్యార్థిని విద్యార్థులు ,తదితులు పాల్గొన్నారు.



# గొర్రెల పంపిణీని తక్షణమే ప్రారంభించాలి

**భువనగిరి ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గొర్రెల పంపిణీ వెంటనే ప్రారంభించాలని, అందుకు అవసరమైన నిధులను విడుదల చేసి లబ్ధిదారులకు నగదు బదిలీ ద్వారా వెంటనే అమలు చేయాలని గొర్రెల, మేకల పెంపకందారుల సంఘం జిల్లా కార్యదర్శి మద్దెపురం రాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారరం భువనగిరిలోని వృత్తిదారుల కార్యాలయంలో జీఎంపీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు గొర్రెల పంపిణీ పథకం కొనసాగిస్తామని తమ మెనిఫెస్టోలో ప్రకటించి ప్రభుత్వం ఏర్పడి పది నెలలు దాటినా అమలు చేయడం లేదని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం జిల్లాలో మొదటి విడత 18655 యూనిట్లు పంపిణీ చేసింది. 15,390 మందికి రెండవ విడదత గొర్రెలు రావాల్సి ఉండగా 3134 మంది లబ్ధిదారులు రూ.43,750 చొప్పున జిల్లా కలెక్టర్ ఖాతాలో జమ చేయగా కేవలం 2790 యూనిట్లు మాత్రమే పంపిణీ చేశారని, మిగిలిన 342 మంది తమ వంతు వాటాధనం రూ.43,750 చొప్పున జిల్లా కలెక్టర్ ఖాతాలో జమచేసి నెలలు తరబడిగా ఎదురు చూసి విసిగిపోయిన 236 మంది లబ్ధిదారులు తమ డిడిలను వాపసు తీసుకున్నారన్నారు. ఎన్నికల ముందు ప్రజలకిచ్చిన హామీ మేరకు డీడీలు



వాపసు ఇచ్చే ఆఓలచన విరమించుకొని రాష్ట్రంలో గొర్రెల పంపిణీ పథకానికి అవసరమైన నిధులను విడుదల చేసి నగదు బదిలీ ద్వారా అమలు చేస్తామని స్పష్టమైన హామీని ఇవ్వాలని, వృత్తి రీత్యా ప్రమాదాల్లో చనిపోయిన గొర్రెల మేకల పెంపకం దారులకు 10 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని, ఉచిత గొర్రెల బీమా పథకం అమలు చేయాలని, 50 సంవత్సరాలు దాటిన వారికి నెలకు రూ.5వేలు పెన్షన్లు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు దయ్యాల నర్సింహ్మా, ఉపాధ్యక్షులు మద్దెపురం బాల నర్సింహ్మా, సహాయ కార్యదర్శి ఎల్లంల సత్యనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు పాక జహంగీర్, తెల్జూరి మల్లేష్, మన్నెబోయిన రాజలింగం, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీలో సభ్యులమై వికసిత భారతాన్ని నిర్మిద్దాం

**భువనగిరి రూరల్,ప్రభాతవార్త:**

పట్టణంలోని మద్ది నరసింహారెడ్డి గార్డెన్‌లో బీజేపీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ నేతృత్వంలో నిర్వహించిన పార్లమెంటు స్థాయి సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా శాసనసభ్యులు, సభ్యత్వ నమోదు ఇంచార్జ్ అభయ పాటేల్ పాల్గొని మాట్లాడుతూ.. మండల నాయకులకు వారికి ఇచ్చినటువంటి లక్ష్యాలను పూర్తి చేయాలని, ప్రతి ఒక్కరు భారతీయ జనతా పార్టీలో సభ్యత్వం తీసుకోవడానికి కార్యకర్తలు, నాయకులు బూత్ స్థాయిలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని, అత్యధికంగా సభ్యతాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, మాజీ ఎమ్మెల్సీ రాష్ట్ర సభ్యత్వ ప్రముఖ రామచంద్ర రావు, జిల్లా సభ్యత్వ ప్రచారి చాడ శ్రీనివాసరెడ్డి, మాజీ పార్లమెంట్ సభ్యులు బూర నర్సయ్య గౌడ్, వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్, గూడూరు నారాయణ రెడ్డి, రాష్ట్ర సభ్యత కమిటీ సభ్యులు ధర్మరావు, పడాల శ్రీనివాస్, మొగులయ్య, రాచకొండ



కృష్ణ, సుర్వి లావణ్య, ఎస్.రంగారెడ్డి, కాదురి ఆచ్చయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శులు ఊట్కూర్ అశోక్ గౌడ్, చందా మహేందర్ గుప్తా, పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం, వివిధ మోర్చా అధ్యక్షులు, మండల అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ విఘ్నేశ్వర స్వామి వారికి సాంప్రదాయంగా చిత్రాన్న పూజ

**రాజాపేట ప్రభాతవార్త:**

రాజాపేట మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో శనివారం విగ్నేశ్వర స్వామి వారికి చిత్రాన్న పూజ కార్యక్రమాన్ని సాంప్రదాయంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చక స్వాములు పూజా కార్యక్రమాన్ని కొనసాగించారు. వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మొదటగా నాళ్ల శేఖర్ పద్మ దంపతులు, నంగునూరు సోమయ్య ప్రణవి దంపతులు గణనాధునికి ప్రత్యేక పూజలు చేశారు. నైవేద్యం సమర్పించారు. అనంతరం చిత్రాన్న పూజా కార్యక్రమాన్ని భక్తుల స్వయంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ సభ్యులు నంగునూరు రాజేశ్వర్, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు నంగునూరు రాజు, పెద్ది సంతోష్, ఉప్పల శ్రీనివాసులు, బుడమ సత్యనారాయణ, ఇమ్మడి నర్సింలు, ప్రధానోపాధ్యాయులు మాశెట్టి శ్రీనివాసులు, ఇమ్మడి శ్రీనివాసులు, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు బల్ల బద్రీ నారాయణ, జర్నలిస్టుల సంఘం ప్రెస్ ఫోటోగ్రాఫర్, జర్నలిస్టు బిర్రు శ్రీనివాసులు, ఉప్పల రమేష్, భక్తులు, మహిళలు, పలువురు ప్రముఖులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ చిత్రాన్న పూజ విశేషాన్ని తెలియజేశారు. భక్తులకు వేద ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదం అందజేశారు.



## సిల్వర్ యూత్ ఆధ్వర్యంలో విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు

**భువనగిరి రూరల్,ప్రభాతవార్త:**

పట్టణంలోని ఆర్‌బి నగర్ సిల్వర్ యూత్ ఆధ్వర్యంలో నవరాత్రుల్లో భాగంగా శనివారం జనగాం ఎల్లయ్య కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి, అన్నప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేసి అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తంగేళ్లపల్లి శ్రీవాణి రవికుమార్, జనగాం రేణుక, సాయి, మమత, పొట్ల శరత్, సోమారపు మహేష్, శివ, శంకర్, వినోద్, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కోకో పోటీలకు ఎంపికైన మోడల్ స్కూల్ విద్యార్థులు

**తుర్కపల్లి ప్రభాతవార్త:**

ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి సబ్ జూనియర్ కోకో బాలికల జట్టు ఎంపిక కోసం దామరచర్లలో నిర్వహించారు. తుర్కపల్లి మండలం మోడల్ స్కూల్ విద్యార్థులు అండర్ 14 కోకో విభాగంలో మోడల్ స్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయి కోకో పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులకు ప్రిన్సిపల్ మధు ప్రకాష్ అభినందనలు తెలియజేశారరు. ఎంపికైన విద్యార్థుల్లో కుక్కుట్ల సిరి చందన, పవర్ సుశాంత్ కుమార్‌లు ఎంపికయ్యారు. హైదరాబాద్‌లోని మౌలాలి హౌసింగ్ బోర్డ్‌లో గ్రౌండ్స్‌లో ఈనెల 13, 14, 15 సెప్టెంబర్ వరకు జరుగుతాయని పీడీ పల్లె రమేష్ రెడ్డి తెలియజేశారు.





యాదాద్రి భువనగిరి వార్త

## ప్రత్యేక పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

**ఆలేరు ప్రభాతవార్త:**



శ్రీ గణనాధుని నవరాత్రులు వేడుకలు పురస్కరించుకొని వర్తక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపంకు శనివారం మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బేతి రాములు, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, కోఆప్షన్ మెంబర్ బింగి లతా, రవి, కొలుపుల హరినాధ్, చొల్లేటి ప్రకాష్, రాజేశ్వర్, బింగి నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

## పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయంలో విద్యార్థుల ఎన్నికలు

**భువనగిరి ప్రభాతవార్త:**



పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయ భువనగిరిలో శనివారం విద్యార్థుల కోసం హెడ్ బాయ్, హెడ్ గర్ల్, డిప్యూటీ హెడ్ బాయ్, డిప్యూటీ హెడ్ గర్ల్ నియమాల నిమిత్తం ఎన్నికలను అధికారులు నిర్వహించారు. ఈ ఎన్నికల ప్రక్రియలో హెడ్ బాయ్‌గా ప్రఫుల్ రెడ్డి, ప్రేమ్ రాజ్, హెడ్ గర్ల్‌గా సహస్ర హర్షిత, డిప్యూటీ హెడ్ బాయ్‌గా శివ సాయి రమణ, శ్రీకర్, డిప్యూటీ హెడ్ గర్ల్‌గా శ్రీనిధి, నేహాలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ చంద్రమౌళి మాట్లాడుతూ.. విద్యార్థులలో నాయకత్వ లక్షణాలను పెంపొందించడమే కాకుండా, ఎన్నికల ప్రక్రియపై అవగాహన పెంచడానికి ఈ కార్యక్రమం ఎంతో ముఖ్యం అని తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది ఈ ఎన్నికల నిర్వహణలో కార్యకర్తలుగా వ్యవహరించి, ప్రక్రియను సాఫల్యంగా పూర్తి చేశారు.

## మహా అన్నప్రసాద కార్యక్రమం

**ఆలేరు ప్రభాతవార్త:**

శ్రీ గణనాధుని నవ రాత్రులలో వేడుకలు పురస్కరించుకొని శనివారం న్యూ మెగా సుభాష్ యూత్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ముఖ్యఅతిధిగా స్థానిక ఎస్ఐ రజినీకార్, డాక్టర్ ప్రభాకర్, వైస్ చైర్మన్ మొరిగాడి మాధవి వెంకటేష్, భక్తులు, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని గణనాధునికి ప్రత్యేక పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వినాయకుడిని ఈ తొమ్మిది రోజులు భక్తిశ్రద్ధలతో పూజించినట్లయితే మనం చేసేటటువంటి కార్యక్రమాలలో గాని, పనులలో గాని ఎటువంటి విఘ్నాలు లేకుండా ఆ విగ్నేశ్వరుడు ముందుంటాడని తెలియజేశారు. కావున వినాయక విగ్రహాలను ప్రతిష్టించిన వారందరూ భక్తిశ్రద్ధలతో నవరాత్రులు జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు పూల శ్రవణ్, యూత్ ఉపాధ్యక్షుడు ఎర్ర ప్రశాంత్, పరుశ నాగరాజు, మొగిలిపాక కృష్ణ, బొడ్డు కిరణ్, లక్కకుల మహేష్, బొడ్డు భరత్, పూల కళ్యాణ్, అంబాల లక్ష్మికాంత్, మద్దెల రవి, బొమ్మకంటి శ్రీకాంత్, షేక్ మహమూద్, కటికల రాజు, ఇక్కుర్తి వినోద్, కామిటీకారి గోపి, పూల చంద్రకుమార్, కాసుల బబ్బి, కొలుపుల అభి, మాణిక్యాల ఈశ్వర్, టీంకు, బబ్బురి రాజేష్, మురళి, కంసాని వెంకటేష్, కంసాని చిన్న, బబ్లు, చింతల చింటూ, శంకర్, అనిల్, తుంగ వంశీ, తాళ్లపల్లి నిఖిల్, నరపోగు చందు, మున్నా, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం

మఠంపల్లి సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త)

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శా స్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు స్వామివారిని గరుడవాహనంపై ఊరేగింపు నిర్వహి ంచారు. ఈ పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరిం చారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మీనర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## కన్నుల పండువగా గణేష్ నిమజ్జనాలు

మఠంపల్లి సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త)



మండలవ్యాప్తంగా గణేష్ నిమజ్జనోత్సవాలు శనివారం కన్నుల పండువగా జరిగాయి. గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 8వ రోజు శనివారం మండలంలోని వివిధ గ్రామాల నుండి మట్టపల్లి కృష్ణానదిలో నిమజ్జనాలకు తరలివెళ్లాయి. 8 రోజులపాటు పూజలందుకున్న గణపయ్య కోలాట భజనలు, వివిధ సాంస్కృతిక కార్య క్రమాలతో కన్నుల పండువగా గ్రామాల్లో వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించి మట్టపల్లి కృష్ణానదిలో నిమజ్జనాలకు తరలి వెళ్లాయి. మట్టపల్లి వద్ద నిమజ్జనాలకు తరలి వస్తున్న విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు కృష్ణానది బ్రిడ్జిపై క్రేన్లను ఏరా ్పటు చేశారు. పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిమజ్జనాలు సజావుగా జరిగే విధంగా అన్ని ఏర్పాట్లు చేశారు. మండల కేంద్రంలోని కనకదర్గ గణేష్ విగ్రహం వద్ద, పాత బస్టాండ్ సెంటర్, సినిమా హాల్ సెంటర్, రెడ్డి బజార్ విగ్రహాల వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. పలు విగ్రహాల వద్ద సామూహిక కుంకుమ పూజలు జరిగాయి. గౌడ బజార్‌లోని సత్య పృధ్వి యూ త్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ శోభాయాత్ర కన్నుల పండువగా జరిగింది. ఈ కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణ వారోత్సవాల ముగింపు బహిరంగ సభను జయప్రదం చేయండి

నేరేడుచర్ల సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త)



ఈనెల 21న హైద్రా ాబాద్‌లో జరగనున్న తెలంగా ణ సాయుధ పోరాట వారో త్సవాల ముగింపు సభను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, తెల ంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనుంజ యనాయుడు కోరారు. శనివారం ఆయన నేరేడుచర్లలోని సిపిఐ కార్యాలయంలో సిపిఐ మండల కార్యదర్శి యల్లబోయిన సింహాద్రి, పట్టణ సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం, ఏఐవైఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీనుతో కలిసి విలేకరులతో మాట్లాడుతూ నాటి తెలంగాణ సాయుధ పోరాట అమర వీరుల త్యాగ ఫలాన్ని నేటి తరానికి అందించే ప్రయత్నంలో భాగంగా సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 11వ తేది నుండి 17వ తేది వరకు రాష్ట్రవ్యాప్తంగా అమర వీరులందరినీ స్మరించుకొని ముగింపు సభగా ఈనెల 21న హైద్రాబాద్‌లోని రవీంద్రభారతిలో సభ నిర్వహిస్తున్నట్లు సూర్యాపేట జిల్లావ్యాప్తంగా ఉన్న వ్యవసాయ కారి ్మకులందరు విధిగా ఈ బహిరంగ సభలో పాల్గొనాలని ఆయన కోరారు. ఈ సభకు సిపిఐ జాతీయ ప్రధాన ార్యదర్శి డి.రాజా, రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సిపిఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకటరెడ్డి, పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శులు నక్క బాల మల్లేష్, తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ హాజరవుతున్నారని ఆయన తెలిపారు.

## గణపతి నవరాత్రుల మహా అన్నదానానికి అపూర్వ స్పందన

నేరేడుచర్ల సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త)



గణపతి నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా నేరేడుచర్లలోని రాఘవేంద్ర కాలనీ, ఎస్ఆర్‌కె అపార్ట్‌మెంట్‌లో శనివారం నిర్వహించిన మహా అన్నదాన కార ్య క్రమానికి అపూర్వ స్పందన లభించింది. ఈ అన్నదాన కార్యక్రమాలను మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, ఎస్ఐ రవీందర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొణతం చిన వెంకటరెడ్డి, మాజీ ఎంపిపి పారేపల్లి శేఖర్‌రావు, మాజీ సర్పంచ్ కొణతం సత్యనారాయణరెడ్డిలు ప్రారంభించారు. ఒక్కొక్క గణేష్ నవరాత్రుల మండపం వద్ద సుమారు 2 వేల మందికి పైగా భక్తులకు అన్న ప్రసాద వితరణ చేయగా విశేష స్పందన లభించింది. ఈ కార్య క్రమంలో పాలకీడు ఎంపిపి భూక్య గోపాల్, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ తాళ్ల సురేష్‌రెడ్డి, మాజీ సర్పంచ్ ఆకారపు వెంకటేశ్వర్లు, బెట్టతండా మాజీ సర్పంచ్ మాలోతు మోతీలాల్, వాసవి క్లబ్ వైస్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి, ఆర్యవైశ్య పట్టణం మహిళ అధ్యక్షురాలు కందిబండ వాసంతి, ప్రముఖ న్యాయవాది సుంకర ప్రదీప్తి, కాంగ్రెస్ పార్టీ నాయకులు నరసింహారావు, గుంటూరు శ్రీను, ఎస్ఆర్‌కె ఉత్సవ కమిటి సభ్యులు భువనగిరి అంజయ్య, అరబండి కిరణ్‌కుమార్, కొత్త లక్ష్మణ్, రాచకొండ శ్రీనివాసరావు, కందిబండ హరిప్రసాద్, రాసంశెట్టి రాంబాబు, అల్లు నాగభూషణం, కన్నెగండ్ల మట్టయ్య, ఈగ శ్రీనివాసరావు, జగిని శ్రీను, శ్రీరామ్ సత్యనారాయణ, కర్నాటి ఆదినారాయణ, రావులపల్లి రోశయ్య, అండికార్ రామోజి, కరువెళ్ల రవి, కట్టమూరు మధు, చిత్తనూరు రామకృష్ణ, వేము నరేందర్, రాఘవేంద్ర కాలనీ ఉత్సవ కమిటి సభ్యులు యాదా అనిల్, ప్రభాకర్‌రెడ్డి, కె.రాము, యాద శేఖర్, గుండ్రెడ్డి సైదిరెడ్డి, కోటేశ్వరరావు, రవీందర్‌రెడ్డి, మూలగుండ్ల వెంకటరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, గెల్లి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నగర సంకీర్తన ఉత్సవం

మేళ్లచెరువు సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త)

మండలంలోని రామాపురం గ్రామ పంచాయితీ పరిధిలోగల రెయిన్ ఇ ండస్ట్రీయస్ ప్రియా సిమెంట్ ప్రియా నగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీకోదండ రామాలయంలో, శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో, శ్రీగణపతిస్వామి ఆలయంలో శనివారం పరివర్తన ఏకాదశి సందర్భంగా నగర సంకీర్తనలు, శ్రీవిష్ణు సహస్రనామ పారాయ ణములు, అభిషేకములు, హారతులు, గుడిసేవలు, దైవ నామస్మరణ భజనలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్య క్రమాల్లో జ్యోష్యు ల శ్రీరామచంద్రమూర్తి, స్వర్ణ యాజి వెంకటనారాయణ, బొర్ర రాజగోపాలం అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# హుజూర్ నగర్ వార్త

## మైనార్టీ గురుకుల పాఠశాలల్లో అవినీతిని సహించం

### - నిబంధనలు ధిక్కరిస్తే చర్యలు తప్పవు
### - జిల్లా మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ జగదీశ్వర్‌రెడ్డి

హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త)



జిల్లాలో ఉన్న మైనార్టీ గురు కులాల పాఠశాలల్లో అవినీతిని సహించేది లేదని జిల్లా మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. శనివారం హుజూర్‌నగర్ పట్టణంలో ఉన్న మైనార్టీ గురుకుల పాఠశాలను సందరి ్శంచి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనార్టీ సొసైటి పరిధిలో ఉన్న బాలికల పాఠశాలల్లో నాణ్యమైన విద్యనందించి మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇటీవల హుజూర్‌నగర్ మైనార్టీ గురుకుల పాఠశాలలో జరుగుతున్న పరిణామాలను పరిశీలించడం జరుగుతుందని అన్నారు. పాఠశాలలో ప్రిన్సిపాల్ రహానా, ఔట్ సోర్సింగ్ మేల్ సెక్యూరిటీ గార్డు జానీపాషా చేసిన పరస్పర ఆరోపణల విషయంలో పారదర్శకంగా విచారణ చేసి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. చిన్న చిన్న సమస్యలతోగురుకుల పాఠశాల పరువును బజారుకు ఈడ్చవద్దని అన్నారు. ప్రిన్సిపాల్‌పై వచ్చిన ఆరోపణలపై వారం రోజుల్లో విచారణ చేసి జిల్లా కలెక్టర్‌కు నివేదిక అందిస్తామని కలెక్టర్ ఆదేశాల మేరకు చర్యలు ఉంటాయన్నారు. హాస్టల్‌లో విద్యార్థులకు నాణ్యమైన మెను ప్రకారం భోజనం అందించాలని లేకుంటే వార్డెన్‌పై చర్యలుంటాయని హెచ్చరించారు. విద్యార్థులకు ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకు రావాలని వాటిని పరిష్కరిస్తామన్నారు. విద్యార్థులు పాఠశాల నిబంధనలకు అనుగుణంగా నైతిక విలువలతో విద్య ప్రమాణాలు మెరుగుపరుచుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ప్రిన్సిపాల్ రెహానా, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాల్లో అన్నదానం

హుజూర్‌నగర్‌రూరల్ సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త)



హుజూర్‌నగర్ మండలంలోని వేప లసింగారంలో గణేష నవరాత్రి ఉత్సవా ల్లో భాగంగా గ్రామంలోని 11వ వార్డ్‌లో రామాలయం రైడర్స్ యూత్ ఆధ్వర్యంలో ఏరా ్ప టు చేసిన మట్టి వినాయకుని వద్ద మాజీ సర్పంచ్ అన్నెం శిరీష కొండారెడ్డి, చక్కెర శంభిరెడ్డి చంద్రకళ దంపతుల ఆధ్వర్యంలో శనివారం 500 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, నిర్వాహకులు పాల్గొన్నారు.

## జాతీయ భాష హిందీ నేర్చుకోవాలి

హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త)

విద్యార్థులు హిందీ భాషను నేర్చుకోవడం ద్వారా ఆ భాషపై పట్టు సాధించాలని మైనార్టీ గురుకుల ప్రిన్సిపాల్ రహానా బేగం అన్నారు. జాతీయ హిందీ దివస్ సందర్భంగా విద్యార్థులకు హిందీ భాష గొప్పతనాన్ని వివరిస్తూ హుజూర్‌నగర్ మైనార్టీ గురుకుల బాలికల పాఠశాలలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులను ప్రధానం చేశారు. అలాగే తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు అందజేసిన స్కూల్ బ్యాగులను, ఇతర సామాగ్రిని, పుస్తకాలను 539 మంది విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రిన్సిపాల్ రెహానా బేగం మాట్లాడుతూ దేశ జాతీయ భాష హిందీ నేర్చుకోవడం వల్ల దేశంలో ఇతర ప్రాంతాలకు వెళ్లినపుడు భాష సమస్యలు ఉండవన్నారు.ఎంతో మంది గొప్ప గొప్ప కవులు, రచయితలు హిందీలో రచించిన పుస్తకాలు, కవితలు, జీవిత చరిత్రలు చదివి వారి గొప్పతనాన్ని తెలుసుకొని ఆచరించాలన్నారు. పాఠశాల హిందీ టీచర్ సాబేరాను కార్యక్రమంలో భాగంగా శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం , విద్యార్థులు పాల్గొన్నారు.

# అటవీ పనులపై నిర్లక్ష్యం ఎందుకో...?





**10 రోజులు దాటినా కూలిన చెట్టు కూలినట్లే ఉండెను**
**మేడారం అడవుల అరణ్య రోధన ఎవరికీ పట్టదా**
**కార్యరూపం దాల్చని అధికారుల మాటలు**
**పత్తా లేకుండా పోయిన పరిశోధన బృంధాల సర్వే**
**మేం అంది చేస్తాం, ఇది చేస్తాం అనుడే తప్ప చేసిందేమీ లేదు**
**ఎవరు ముందకు వస్తే వాళ్ల మెడకు ఉచ్చు బిగుస్తుందో ..?**
**కోట్ల సంపదను తుపాను కొల్లగొట్టినా పట్టించుకోరా**

**మేడారం, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:** అటవీ పనులపై నిర్లక్ష్యం చేయడం ఎందుకోనని జిల్లా ప్రజలే కాకుండా రాష్ట్ర ప్రజలందరూ అటవీశాఖ ఉన్నతాధి కారులను ప్రశ్నిస్తున్నారు. అగస్టు చివరి వారంలో పెనుతుఫాను ప్రభావం మేడారం అడవులపై పెను ప్రభావం చూపింది. చెట్లన్నీ అతలా కుతలమై పెద్ద ప్రళయంగా మారింది. రోడ్డుకు 6. కి.మీటర్ల దూరం వరకు లక్షలాది చెట్లు విరిగి పడ్డాయి. పెద్దేగి,జిట్రేగి, మద్ది లక్షల రూపాయల ఖరీదు కలిగిన చెట్లను తుఫాను అతలాకుతలం చేసి నేలకూల్చింది. ఈ విషయంపై అ టవీశాఖ అధికారులంతా కదిలి వచ్చి అడవిని సందర్శించి పరిశీలించారు. దీనికి కారణం ఏమిటో తెలుసుకుంటామని అటవీశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, మిగతా అధికారులు పరిశోధనా బృంధాలను తీసుకొచ్చి చెట్టు, పుట్ట అనకుండా సర్వే చేయించారు. తుఫాను బీభత్సం జరిగి నెల రోజులు దాటినా కూలిన చెట్లు కూలినట్లుగానే ఉన్నాయి. మేడారం అడవులు అరణ్య రోధనగానే ఉండగా, ఎవరికి పట్టింపు లేకుండా పోయింది. అధికారుల మాటలే కానీ అవి కార్యరూపం దాల్చలేదు. ఢిల్లీ నుండి 10 బృంధాలను తీసుకొచ్చి పరిశీలన చేయించారు. చెట్టూ, పుట్టా అనకుండా 6. కి. మీటర్ల వైశాల్యంతో కూడిన వందలాది ఎకరాల అడవిలో పరిశోధన చేసి వెళ్లి పోయారు. ఇప్పటి వరకు వారి పరిశోధన పత్తా లేకుండా పోయిందనే ఆరోపణలు వస్తున్నాయి. అధికారుల మాటలు నీటిపై మాలల్లా తప్ప నిజాలు లేవనే విమర్శలు వస్తున్నాయి. మేము అది చేయిస్తాం, ఇది చే యిస్తాం అన్నారే తప్ప ఇప్పటి వరకు ఏదీ చేసిన దాఖలాల్లేవు. ఏ పని కూడా కార్యరూపం దాల్చకుండా పోయాయి. ఎవరు ముందుకు వస్తే వారి మెడకు ఉచ్చు బిగుస్తుందోనని జంకుతున్నారు. కోట్లాది రూపాయల సంపదను తుఫాను కొల్లగొట్టినా సంబంధిత అధికారులకు సోయి లేకుండా పోయిందనే విమర్శలు వస్తున్నాయి.

# గణపతి సన్నిధిలో వైభవంగా కుంకుమ పూజ

**నేడు గణనాథుల సన్నిధిలో మహా అన్నసంతర్పణం**

**గోవిందరావుపేట, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :** పసర గ్రామంలో గణపతి నవరాత్రోత్సవాల్లో భాగంగా గణపతి ఉత్సవ కమిటీ యూత్ సభ్యులు ప్రతిష్ఠించిన గణనాథుడికి శనివారం ఎనిమిదవ రోజు భాద్రపద శుద్ధ ఏకాదశి నాడు రామాలయ ప్రధాన అర్చకుడు డింగిరి రంగాచార్యులు గణపతి సన్నిధిలో భక్తులతో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వినాయకుడి సన్నిధిలో ఒకటవ రెండవ వార్డుల్లో ఉన్న మహిళలతో కుంకుమ పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకుడు మాట్లాడుతూ, వినాయకుడిని పూజించి సత్తి పిండిని నైవేద్యంగా పెట్టాలని, విఘ్నరాజు గణపతిగా సాక్షాత్కరించిన వినాయకుడు తన వక్రతుండాన్ని బాగా పెంచి ముల్లోకాలలో వ్యాపించిన మమతా సూరుడి విషవాయువులను పీల్చేశడని, విగ్నరాజు గణపతి ఉచ్చాస్వల, ప్రభావానికి మమతా సుర సర్పం కూడా తొండలోకి చొరబడిందని దానిని తన నడుము చుట్టూ చుట్టూ బంధించాడని గణపతి గట్టిగా, బిగించడంతో మమతా సర్పపు పొలుసులు నుగ్గా కాగా, కోరలు ఓడిపడి రక్త దారాలు కార జొచ్చాయని అన్నారు. అప్పుడు గణేశా! శరణు నీకు, సోదరులను ప్రాణభిక్ష పెట్టు అంటూ ప్రాదేయపడటంతో గణపతి కరుణించాడన్నారు. మమతా సుర నువ్వు నాకు వాహనమై నా పాదాల చెంత ఉంటావు అని పక్షపాత బుద్ధితో కూడిన మమకారం కూడా పాప కారణమే అని, పైగా ముక్తికి ప్రతి బంధకం అవుతుందని అలాంటి మమతను వీడి ధర్మబద్దంగా ఉండటమే ఎనిమిదవ రోజు గణపతి పూజ అంతరార్థం అని మహిళలు, గణపతి సన్నిధిలో ఉన్న భక్తులకు అర్చకుడు డింగిరి రంగాచార్యులు ఈ సందర్భంగా తెలియజేశారు.



అదేవిధంగా పసర జిల్లాపరిషత్ సెకండరీ పాఠశాల ఎదురుగా కౌండిన్య యూత్ కమిటీ ఆధ్వర్యంలో వినాయక మండపం సన్నిధిలో అన్నసంతర్పణం జరుగుచున్నందున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరు తున్నారు. ఒకటవ వార్డులో గణపతి ఉత్సవ కమిటి యూత్ ఆధ్వర్యం లో ఆదివారం ఉదయం పదకొండు గంటలకి మహా అన్నసంతర్పణ ఏర్పాటు చేస్తున్నామని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని యూత్ కమిటీ సభ్యులు కోరారు. రెండవ వార్డులో సింహ గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సాయంత్రం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని సింహ గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆదివారం మహా అన్న సంతర్పణాన్ని నిర్వహిస్తున్నా మని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

## గోవిందరావుపేట మండల బిజెపి కన్వీనర్‌గా మార్క సతీష్ నియామకం

***గోవిందరావుపేట, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :***

భారతీయ జనతాపార్టీ గోవిందరావుపేట మండలానికి చెందిన మార్క సతీష్‌ను బిజెపి కన్వీనర్‌గా నియమిస్తూ బిజెపి ములుగు జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం శనివారం నాడు నియామక పత్రం అందజేశారు. మార్క సతీష్ నియమ పత్రాన్ని ఉద్దేశించి సిరికొండ బలరాం మాట్లాడుతూ ప్రస్తుతం భాజాపా దేశ వ్యాప్తంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నా మని, సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండలంలో పార్టీ బలపడేలా చేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులు గెలుపుకోసం కృషి చేయాలని మండలంలో పార్టీ బలపడేలా చేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులు గెలుపు కోసం కృషి చేయాలని జిల్లా అద్యక్షుడు సిరికొండ బలరాం తెలిపారు. మండల కన్వీనర్‌గా నియమితులైన మార్క సతీష్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో బిజెపి మండల కన్వీనర్‌గా నియమించినందుకు భారతీయ జనతా పార్టీని, బలోపేతం చేయడానికి కృషి చేస్తానని నామీద ఎంతో సిరికొండ బలరాంకి కృతజ్ఞతలు తెలియజేస్తూ నా ఎన్నికకు సహకరించిన నాయకులు మహబూబాద్ పార్లమెంట్ కో కన్వీనర్ తక్కలపల్లి దేవేందర్ రావు, జాడి వెంకట్, ములుగు జిల్లా ఉపాధ్యక్షుడు ఏనుగు రవీందర్ రెడ్డి, రుద్రారపు సురేష్, చందా జ్యోతి కొత్త సుధాకర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి నామవరపు విజయలక్ష్మి, కర్ర సాంబశివరెడ్డి, బిజెపి మాజీ మండల పార్టీ అధ్యక్షుడు తేజరాజు, కృతజ్ఞతలు తెలియజేశారు.



## మంగపేటలో ఘనంగా వినాయక పూజలు

**విగ్రహాల వద్ద మహా అన్నధాన కార్యక్రమం**



**మంగపేట సెప్టెంబర్14, ప్రభాతవార్త** మంగపేట మండలంలో ఘనంగా గణపతి నవరాత్రులను కమిటీల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహిస్తున్నారు. శనివారం 8వ రోజు కావడంతో మంగపేట మండల కేంద్రంలోని టీచర్ కాలనీలో, కమలాపురంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద , సీపీనగర్‌లో, టీడీపీ కాలనీ, రవినగర్ కాలనీలో మహా అన్నధాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వినాయక మండపాల వద్ద ఉదయం నుండే ప్రత్యేక ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. గనపతి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమవు తున్నాయంటేనే గ్రామాల్లో ఒక పండుగ వాతావరణం ఏర్పడుతుంది. లక్షలాధి రూపాయలు చందాలు వసూళ్ళు చేసి గణపతి నవరాత్రులను అంగరంగ వైభవంగా చేస్తారు. గణపతి మండపాలను సర్వాంగ సుందరంగా విధ్యుత్ దీపాలతో అలంకరించారు. నిత్యం మండపాల వద్ద సాంస్రృతిక కార్యక్రమాలు, చిన్న పిల్లలతో డాన్సులు వేయించడం, అనేక కార్యక్రమాలు ఈ 9రోజులు చేసు ంటారు. 8వ రోజు వనివారం మంగపేట మండల కేంద్రంలోని టీచర్స్ కాలనీలోని వినాయక మండపం వద్ద , కమలాపురంలోని అంబేధ్కర్ సెంటర్‌లో గణపతి కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు మహా అన్నధానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమాన్ని గుమ్మడి సోమయ్య ప్రారంభించారు. మంగపేటలోని అకినేపల్లి వెంకన్న ప్రారంభించారు. ఈకార్యక్రమంలో నిమ్మగడ్డ శ్రీనివాస్, మద్దెబోయిన రాజ్‌కుమార్, శ్రీరాం అశోక్, పినిపె చిన్ని, చుంచు దామోదర్, తెల్లు వెంకన్న, మెరుగు లక్ష్మణ్, రుద్రోజు వేణుమాధవాచారి, తురక శ్రీను, పిల్లలమర్రి నాగరాజు, శ్రీనివాస్ ఆది జగదీష్, తన్నీరు అణిల్, బర్ల సంజీవరెడ్డి, ఆల్ల సుధాకర్, నారాయణ, రామగోవిధం, పుల్లయ్య, తక్కళ్ళపల్లి బలరాం, మద్దెల నాగేశ్వర్‌రావు, మేడ ఆదినారాయణ, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## నిమజ్జనం రోజున పలు జాగ్రత్తలు పాటించాలి

**- ఎస్సై జి అనూష**



**చొప్పదండి ప్రభాతవార్త:** వినాయక మండప నిర్వహకులు సోమవారం నిర్వహించే వినాయక నిమజ్జనంలో పలు జాగ్రత్తలు తప్పకుండా పాటించా లని ఎస్సై జి అనూష సూచించారు. ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని ఆరవ వార్డులో నిర్వహిస్తున్న వినాయక మండపాన్ని సందర్శించి వినాయక మండపానికి ప్రత్యేక పూజలను నిర్వహించి భక్తులకు అన్నదానాన్నివడ్డించి అనంతరం మాట్లాడారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా అత్యంత భక్తి శ్రద్దలమద్య నిమజ్జన వేడుకలను నిర్వహించు కోవాలని సూచించారు. భక్తులు భక్తి శ్రద్దలతో గణనాథుని నామస్మరణ చేసుకుంటూ సంప్రదాయ పద్దతిలో ఉత్సవాలను నిర్వహించుకుని పోలీస్‌శాకకు సహకరించాలని కోరారు. అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకుంటే ఎలాంటివారైన ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండప నిర్వహకులు బద్దం శశిదర్ రెడ్డి, సాగర్, కల్లెం నవీన్‌కుమార్, కట్ల రాజీవ్, సతీష్, కొదాటి శ్రీనాథ్, శ్రీకాంత్, మహేష్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చొప్పదండిలోని పలు వినాయక మండపాలలో కుంకుమ పూజ కార్యక్రమాలను నిర్వహించగా పలువురు భక్తులు పాల్గొన్నారు.

# మదర్ డైరీ చైర్మన్‌గా గుడిపాటి మధుసూదన్ రెడ్డి ఏకగ్రీవ ఎన్నిక

**-మదర్ డైరీ రూ.50కోట్ల నష్టంలో ఉండడం బాధాకరం**

**-ప్రభుత్వ సంస్థల్లో, దేవాలయాల్లో మదర్ డైరీ ఉత్పత్తులను కొనసాగేలా చర్యలు**

**-మీడియాతో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడి**

*భువనగిరి ప్రభాతవార్త:*

మదర్ డైరీ చైర్మన్‌గా శనివారం గుడిపాటి మధుసూదన్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మదర్ డైరీ ప్రధాన కార్యాలయంలో సమావేశ మందిరంలో ఎన్నికల అధికారి ఏ.వెంకట్ రెడ్డి డైరెక్టర్లతో చైర్మన్ ఎన్నికకు సమావేశం నిర్వహించారు. మొత్తం 15 మంది డైరెక్టర్లకు గాను లక్ష్మీనరసింహారెడ్డి మినహా మిగతా 14 మంది హాజరై ఏకగ్రీవంగా గుడిపాటి మధుసూదన్ రెడ్డిని చైర్మన్‌గా ఎన్నుకున్నారు. ఎన్నిక తర్వాత ఆలస్యంగా



లక్ష్మీనరసింహారెడ్డి వచ్చారు. అనంతరం మంత్రి వెంకటరెడ్డి, ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ.. పది సంవత్సరాలుగా మదర్ డైరీ నష్టాలలో కొనసాగుతుందని, సాధ్యమైనంత తొందరలో లాభాలలో తీసుకుచ్చేందుకు నూతన పాలకవర్గం కార్యాచరణ రూపొందించాలని ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందించనున్నట్లు హామీ ఇచ్చారు. ప్రస్తుత మాజీ చైర్మన్లు పాలకవర్గ సభ్యులతో సంస్థ ఆర్థిక పరిస్థితి పాలు అదనపు ఉత్పత్తుల విక్రయాలపై మంత్రి వివరాలు సేకరించారు. మార్కెట్‌లో పోటీ నెలకొని పాలవిక్రయాలు తగ్గిపోవడం రైతులకు చెల్లించే పాల ధరలు నిర్వహన ఖర్చులు అధికం కావడంతో ఆర్థిక లోటు ఏర్పడిందని ప్రస్తుత మాజీ చైర్మన్ శ్రీకర్ రెడ్డి కావడంతో ఆర్థిక లోటు ఏర్పడిందని ప్రస్తుత మాజీ చైర్మన్ శ్రీకర్ రెడ్డి గుత్తా జితేందర్ రెడ్డిలు మంత్రికి వివరించారు. సంస్థ సుమారు 50 కోట్ల రూపాయల నష్టంలో ఉండడం బాధాకరమని, ఇకనుంచి ప్రభుత్వం పాలకవర్గానికి పూర్తిగా అండగా ఉంటుందని, ప్రస్తుత మాజీ



చైర్మన్లు పాలకవర్గ సభ్యులు సంస్థ ఎండి.ఉద్యోగులు అంతా కలిసి సంస్థ లాభాల బాటలో నడిచేలా చర్యలపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు. మదర్ డైరీ పరిస్థితులపై ముఖ్యమంత్రి సంబంధిత మంత్రులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లి సంస్థ ఆధిక అభివృద్ధి తోడ్పాటుకు అందిస్తామని హామీ ఇచ్చారు. పొందిన పదవవుల ద్వారా మంచి పనులు చేసి పదికాలాలపాటు ప్రజలు రైతులు గుర్తుంచుకునేలా ముందుకు సాగాలని నూతన పాలకవర్గ సభ్యులకు సూచించారు. నూతన చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ.. అందరి సహకారంతో పాడి రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తా అని సంస్థను ఆర్థిక ఇబ్బందుల నుండి గట్టెక్కించేలా చర్యలు తీసుకుంటానని అన్నారు.

-ప్రభుత్వ రంగ సంస్థలలో మదర్ డైరీ పాల ఉత్పత్తులను ఉపయోగించేలా చర్యలు

పోటీ మార్కెట్టును తట్టుకొని రృభుత్వ రంగ సంస్థలు, విద్యాసంస్థలు దేవాలయాల్లో మదర్ డైరీ ఉత్పత్తులను ఉపయోగించేలా ప్రభుత్వం తరపున చర్యలు తీసుకునేందుకు కృషి చేయనున్నట్లు మంత్రి కోమటిరెడ్డి వెంటకరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా యాదగిరిగుట్ట ఆలయానికి కేవలం మదర్ డైరీ నెయ్యిని వాడేలా వెంటనే ఆదేశాలు జారీ చేయాలని మంత్రి కొండా సురేఖకు ఫోన్ ద్వారా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కోరారు. అనంతరం నల్లగొండ యాదాద్రి భువనగిరి జిల్లాల కలెక్టర్లు కూడా సంబంధిత ఆదేశాలు జారీ చేశారు. ఉమ్మడి నల్లగొండ రంగారెడ్డి జిల్లాల కలెక్టర్లకు కూడా ఇదే విధమైన ఆదేశాలు జారీ చేసేలా కృషి చేస్తానన్నారు. మాజీ మంత్రి హరీష్ రావు బినామీ పేర్లతో పాల మార్కెట్‌ను కొనసాగిస్తూ ఆలయాలకు నెయ్యి సరఫరా చేస్తున్నారని, వెంటనే దానిని నిలిపివేసేలా ఆదేశాలు జారీ చేయాలన్నారు. మూడు నెలల్లో మదర్ డైరీ అభివృద్ధిలో పురోగతి సాధించేలా చర్యలు తీసుకుంటానని మంత్రి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గుడిపాటి మధుసూదన్ రెడ్డిని పలువురు పుష్పగుచ్చం శాలువా ప్రత్యేక పూలమాలలతో సత్కరించి అభినందనలు తెలిపారు.

# జిల్లా సమగ్ర స్వరూపం గ్రంధ ఆవిష్కరణ

*ప్రభాతవార్త, సూర్యాపేట:*

ది. 14-09-2024 శనివారం స్థానిక సుధా బ్యాంక్ ఆడిటోరియంలో తెలంగాణ సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో ముద్రించిన సూర్యాపేట జిల్లా సమగ్ర స్వరూపం గ్రంథం ఆవిష్కరణ జరిగింది. తెలంగాణ సారస్వతి పరిషత్ అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ ఆవిష్కరణ మహోత్సవ నిర్వాహకులుగా గ్రంధ కమిటీ కన్వీనర్ పెద్దిరెడ్డి గణేష్ వ్యవహరించారు. సారస్వతి పరిషత్ నుండి ప్రధాన కార్యదర్శి ఆచార్య జురుచున్నయ్య పరిషత్ సభ్యులు సిల్మా నాయక్ రింగు రామ్మూర్తి విచ్చేశారు. ఈ గ్రథంలో తమ వ్యాసాలు ప్రచురితమైన రచయితలు సుమారు 40 మందికి ఈ వేదిక నుండి సన్మానం జరిగింది. ప్రముఖ రచయితలు కేవిఎల్, దామరాజు సూర్య కుమార్, సిల్వర్ లింగమూర్తి, సాగర్ల సత్తయ్య పెరుమాళ్ళ ఆనంద్, సరికొండ నరసింహారాజు, డాక్టర్ రామయ్య పాల్గొన్నారు. రెండు సంవత్సరాల కృషితో పెద్దిరెడ్డి గణేష్ కన్వీనర్‌గా డాక్టర్ కే. రాందాస్, వేముల వెంకటేశ్వర్లు, పుప్పాల కృష్ణమూర్తి, షీలా అవినీతి, గొడితల వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులఉుగా, వివిధ



రంగాలకు చెందిన జిల్లాలోని 40 మంది రచయితల వ్యాసాలతో ఈ గ్రంథం సూర్యాపేట జిల్లా యొక్క సమగ్ర స్వరూపాన్ని ఆవిష్కరించింది. ఈ గ్రంథం భావితరాలకు పరిశోధకులకు సాహితీ ప్రియులకు, చరిత్రకారులకు, కరదీపిగ్గా ఉంటుందని ఆచార్య ఎల్లూరి శివారెడ్డి చెప్పారు.

## ఏచూరి మరణం దేశానికి తీరని లోటు

*నల్లగొండ, సెప్టెంబరు 14 ప్రభాతవార్త:*

ఎస్ఎఫ్ఐ పూర్వ జాతీయ అధ్యక్షులు సీతారాం ఏచూరి మరణం దేశానికి తీరని లోటని ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా కమిటీ నాయకులు, మాజీ కౌన్సిరల్ ఎండీ సలీం అన్నారు. జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్ అధ్యక్షతన శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాలలో జరిగిన ఏచూరి సంతాప సభలో పాల్గొని మాట్లాడారు. సీతారాం ఏచూరి మరణం విద్యార్థి ఉద్యమానికి భారతదేశ వామపక్ష ఉద్యమాలకు తీరనిలోటు అని అన్నారు. ఏచూరి చిన్నతనం నుంచే వామపక్ష ఉద్యమాల్లో చాలా చురుకుగా పని చేసేవారు అని ఏచూరికి నల్లగొండ జిల్లాతో చాలా సంబంధాలు కూడా ఉన్నాయని అన్నారు. ఈ సందర్భంగా వారికి నివాళులర్పిస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి సంతాపం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సుధారాణి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్, స్పందన, అంజలి, మౌనిక, కల్పన, రాధిక, స్వప్న, మమతా, మానస, పూజ తదితరులు పాల్గొన్నారు.



# కన్నుల పండువగా శ్రీసత్యదేవుని వ్రతాలు

*మేళ్లచెరువు సెప్టెంబర్ 14 ప్రభాతవార్త*

స్థానిక శ్రీవాసవి భవన్‌లో శ్రీగణపతి స్వామివారి నవరాత్రుల ఉత్సవ కార్యక్రమాల్లో భాగంగా శనివారం పరివర్తన ఏకాదశి సందర్భంగా సామూహిక శ్రీసత్యనారాయణస్వామివారి వ్రతాలు కన్నుల పండువగా జరిగాయి. శ్రీగణపతి స్వామివారికి, సత్యనారాయణస్వామి వారికి, వెంకటేశ్వరస్వామివారికి సహస్రనామ అర్చనలు, పారాయణములు, అభిషేకములు, దైవనామస్మరణ భజనలు, హారతులు, అన్నప్రసాద వితరణ, విశేష అర్చనలు, పూజలు కొప్పురావూరి సుబ్రహ్మణ్యం, నాళ్ల రామారావు, కృష్ణ, కటకం కేశవరావు, కొపు ్రావూరి నాగరాజు, దాసా శంభయ్య, సతీష్, విడాల శ్రీనివాస్, సుధీర్ దంపతులు పీటలపై ఆశీనులై కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, సుదర్శనం ప్రసాదాచార్యులు, పెద్ద సంఖ్యలో భకు ్తలు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీవెంకటేశ్వరుని పల్లకీ సేవలు

*మేళ్లచెరువు సెప్టెంబర్ 14 ప్రభాతవార్త*

స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో పరివర్తన ఏకాదశి శనివారం సందర్భంగా పల్లకీ సేవలు, పంచామృత అభిషేకములు, శ్రీవిష్ణు సహస్రనామ పారాయణములు, హారతులు, గుడి సేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్య క్రమాల్లో నరగిరినాథుని రంగభట్టరాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసు దేవాచారు ్యలు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# ఘనంగా వినాయకుడి శోభయాత్ర

*మద్దిరాల, సెప్టెంబరు 14 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని చందుపట్ల గ్రామంలో తెలుగు తల్లి యువజన సంఘం తరపున నిలబెట్టిన వినాయకుడిని ఘనంగా నిమజ్జనం నిర్వహించారు. ఈ సందర ్భంగా విగ్రహ దాత చిర్ర రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ అందరూ భక్తి భావంతో కలిసి మెలసి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్లెబోయిన వీరసా ్వమి, గోడిచర్ల మహేష్, రంగు జంగన్, రంగ్ మహేష్, అనంతుల సతీష్, నాగరాజు, గౌడచర్ల వీరస్వామి, మల్లేబోయిన ప్రదీప్, అశోక్, అకుల సృజన్ తదితరులు పాల్గొన్నారు.

# సీతారాం ఏచూరి మరణం సీపీఎంకు తీరని లోటు

*కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:*

భారత కమ్యూనిస్టు పార్టీ(మార్క్సిస్ట్) అఖిల భారత ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం భారత ప్రజాతంత్ర ఉద్యమానికి తీరనిలోటని సీపీఎం నల్లగొండ జిల్లా కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్ అన్నారు. శనివారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర ్భంగా ఆనంద్ మాట్లాడుతూ భారత ప్రజానీకానికి శ్రామిక వర్గానికి కామ్రేడ్ సీతారాం ఏచూరి అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఆయన ఆశయ సాధనకు కొరకు కార్యకర్తలు అందరూ అలుపెరగని పోరాటాలు ఉద్యమాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం చింతపల్లి మండల కమిటీ సభ్యులు పోలే యాదయ్య, కొండమల్లేపల్లి పాత బజారు శాఖ కార్యదర్శి ఎం. శ్రీనివాస్, ఆర్.సత్యనారాయణ, ప్రజా సంఘాల నాయకులు అందుగుల కేశశులు, అరకంటి ఆంజనేయులు, వెంకటయ్య, ఏర్పుల మహేష్ పాల్గొన్నారు.

